0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 232 విశాఖపట్నం, 29 జూన్ 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

అమ్మఒడితో సంపూర్ణ అక్షరాస్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): పిల్లల సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ అమ్మఒడి పథకాన్ని విద్యార్థుల ఎదుగుదల కోసం తల్లితండ్రులు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున సూచించారు. బుధవారం ఉదయం పెదగంట్యాడ మండలం నడుపూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అమ్మఒడి కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వం పాఠశాలను ఆధునీకరణ చేయడంతోపాటు మౌలిక వసతులు కల్పిస్తూ విద్యార్థుల ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునే విధంగా పాఠశాలలో అదనపు తరగతి గదులను కూడా నిర్మించడం జరిగిందన్నారు. జగనన్న అమ్మఒడికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి పార్వతీపురం-మన్యం

(మిగతా 2లో)

రూ. కోట్ల విలువైన జీవీఎంసీ భూమిని కాజేశారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): 'ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ' రూ. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాజేసిన వైసీపీ నాయకుడి వ్యవహారం బయటపడింది. దావోస్ మంత్రి గుడివాడ అమరనాథ్‌కు అనుంగ శిష్యునిగా చెలామణి అవుతున్న పలకా రవి ఈ స్కామ్‌లో కీలక పాత్ర పహించాడు. మున్సిపాలిటీకి చెందిన 16 సెంట్ల భూమిని సునాయాసంగా పలకా రవి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే కాకుండా దీన్లో అపార్ట్మెంట్లు కట్టడానికి జీవీఎంసీ నుంచి ప్లాన్ కూడా తీసేసుకున్నారు. జీవీఎంసీ భూమిలో ప్రైవేటు వ్యక్తికి ప్లాన్ మంజూరు చేసి

మంత్రి అనుచరుడి పట్ల జీవీఎంసీ అధికారులు

(మిగతా 2లో)

విశాఖ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్వతీపురం - మన్యం జిల్లా , కురుపం పర్యటనలో భాగంగా అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం ప్రత్యేక విమానంలో విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయానికి ఉదయం గం.09.10ని లకు చేరుకున్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమలు, ఐటీ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విపి కరణం ధర్మశ్రీ,

ఆర్ఐఎన్ఎల్‌లో అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా సాగిన తిరుగు రథయాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆర్ఐఎన్ఎల్ యొక్క ఉక్కునగరం టౌన్‌షిప్ "జై జగన్నాథ్" నినాదాలతో మారుమోగింది.

డి.కె. మొహంతి, ఆర్ఐఎన్ఎల్-వీఎస్‌కెపి డైరెక్టర్ (కమర్షియల్), అంజు మొహంతి, వైస్ ప్రెసిడెంట్, విస్టిల్ మహిళా సమితితో కలిసి, తిరుగు రథయాత్ర (బహుద యాత్ర) సందర్భంగా భగవాన్ జగన్నాథుడిని రథంపైకి ఆహ్వానించారు. మహారాజు సంప్రదాయ దుస్తులను ధరించి, డి.కె.మొహంతి బంగారు చీపురుతో రథాన్ని ఊడ్చే "ఛెరన్నార్" కార్యక్రమాన్ని సంప్రదాయ బద్ధంగా జరిపారు.

భగవాన్ జగన్నాథుడు, బలభద్రుడు మరియు దేవి సుభద్ర యొక్క అత్యంత పవిత్రమైన పండుగ రథయాత్ర, భక్తుల "జై జగన్నాథ" నినాదాల మధ్య మరియు మృదంగం, తాళాల, శంఖ వాద్యాల మధ్య సాంప్రదాయ ఉల్లాసోత్సాహాలతో ఉక్కునగరంలో జరుపుకున్నారు.

పెద్ద సంఖ్యలో భక్తులు ఉక్కునగరం వీధుల్లో రథాన్ని లాగారు. స్వామివారి రథయాత్ర మార్గంలో భక్తులు భజనలు, నృత్యాలు చేశారు.

పలువురు అధికారులు, ఉక్కునగరం వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు జగన్నాథునికి పూజలు చేసి, తిరుగు రథయాత్ర (బహుద యాత్ర) లో పాల్గొన్నారు.

లూలూ రాలేదు..వేలాది ఉద్యోగాలు లేవు : పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అంతర్జాతీయ సంస్థగా పేరుపడ్డ లూలూ సంస్థ విశాఖకు రాలేదు. అయినా ఆ సంస్థ ముసుగులో వెయ్యి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు ప్రైవేటు వ్యక్తులు, వైకాపా పెద్దల హస్తగతమయ్యాయి. ఇతర రాష్ట్రాల్లో వేలాది సంఖ్యలో ఉపాధి కల్పన హామీతో లూలూ మాల్స్ ప్రారంభమవుతుండగా విశాఖలో మాత్రం ఆ సంస్థ భూ కేటాయింపులు, భూ మార్పిడి పేరిట భారీ కుంభకోణమే చోటుచేసుకుంది. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ఆసరాగా తీసుకొని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు తమ స్వార్థం కోసం అత్యంత విలువైన ఆరు ప్రభుత్వ స్థలాలను తమ ఖాతాలో వేసేసుకున్నారు. విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటుకు అవసరమైన ఈ స్థలాలను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు అందుకు విరుద్ధంగా స్థలాలు పొందిన ప్రైవేటు వ్యక్తులను తమ చేతుల్లోకి

తీసుకొని ఎల్ఎల్పి కంపెనీలు సృష్టించి వాణిజ్య భవన సముదాయాల నిర్మాణాలు చేపట్టారు.

గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విశాఖ పాండురంగాపురం పార్క్ చైర్మన్ ఇంటి ఎదురుగా ఉన్న 9.12 ఎకరాలను, ఏపీజెఐసి స్థలంను లూలూ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు కోసం కేటాయించింది. తమకు ఆ స్థలం సరిపోదని ఇంకా కావాలని లూలూ సంస్థ కోరడంతో దానికి ఎదురుగా ఉన్న బీచ్ రోడ్‌లోని మూడున్నర ఎకరాల విశ్వ ప్రియా ఫంక్షన్ హాలును భూమి బదిలీ పద్ధతిన నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ప్రభుత్వం కేటాయించింది. విశ్వప్రియ ఫంక్షన్ హాల్ స్థలానికి ప్రతిఫలంగా నగరంలోని ఆరు ప్రాంతాల్లో నాలుగు ఎకరాల 13 సెంట్లు కేటాయించారు. సిరిపురం హెచ్‌ఎస్‌బీసీ పక్కనే ఉన్న అత్యంత విలువైన రెండు ఎకరాల 19 సెంట్లు స్థలాన్ని, చిన్న వాల్తేరు బీచ్ రోడ్ లో 4400 గజాల స్థలాన్ని, కిర్లంపూడి లేఔట్ లో 1591 గజాల పర్యాటక స్థలాన్ని, ఎంవిపి రైతు బజార్ వెనక 7212 గజాల స్థలాన్ని, సీతమ్మధార రెవెన్యూ క్వార్టర్స్ కి చెందిన 3400 గజాల స్థలాన్ని, లాసన్స్ బే కాలనీలో 532 గజాల స్థలాన్ని కేటాయించారు. మొత్తం 23473 గజాల స్థలాన్ని కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. విశ్వప్రియ ఫంక్షన్ హాల్‌కి చెందిన సీఏఆర్ సంస్థ ఈ ఒప్పందం

(మిగతా 2లో)

ఘనంగా భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు 103 జయంతి వేడుక

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు 103 జయంతి కార్యక్రమం గవర్నర్ బంగ్లా దగ్గర గల పి.వి. నరసింహారావు విగ్రహం వద్ద వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ మాజీ రెక్టర్ ఆచార్య ప్రసన్న కుమార్ మాటాడుతూ పీవీ నరసింహారావు గారు ప్రధానమంత్రిగా మన దేశానికి గొప్ప సేవలను అందించారని, మన దేశ అభివృద్ధిలో ఆయన కృషి చిరస్మరణీయమైనదని అన్నారు. వైస్సార్సీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, అలాగే భారతదేశ ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు గారు ఎంతో విశిష్టమైన సేవలను అందించారని, ముఖ్యంగా భూ సంస్కరణలను ప్రవేశపెట్టి పేదవారిని భూస్వాములుగా తీర్చిదిద్దిన ఘనత పీవి నరసింహారావుకి దక్కుతుందని, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా మన దేశం పీవి నరసింహారావు గారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు వైస్ఆర్సిపి ఇన్చార్జ్ పళ్ళ దుర్గా, 30వ వార్డు కార్పొరేటర్ అప్పల రత్నం, వైజాగ్ బ్రహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కావూరి చరణ్ కుమార్, ప్రముఖ న్యాయవాది కె.వి రామ్మూర్తి, విశ్రాంత పోలీస్ అధికారి శ్రీరంగం దివాకర్, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ట్రస్టీ నండూరి సుబ్రమణ్యం, భాగవతుల శంకర్ నీలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాలని సీపీఐ కోరింది. ఈ మేరకు ఏపీ సీఎం జగన్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. ఉత్తరాంధ్రతో పాటు ఏపీలోనే కీలకంగా ఉన్న ఈ పరిశ్రమను అమ్మేయాలని నిర్ణయించుకున్నాక కేంద్రం నుంచి ఏ విధమైనా సహకారం ఉండడం లేదని సీపీఐ నేతలు వి.శ్రీనివాసరావు తదితరులు ఆరోపించారు. కేటాయించిన గనుల్ని రద్దు చేయడమే కాకుండా ఉత్పత్తిని కూడా తగ్గిస్తోందన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిందని, వైసీపీ ప్రెడ్ గుర్తు చేశారు. ప్లాంటు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఏపీ ప్రభుత్వంపై ఉందని, కానీ ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన మైన్స్ లీజు పొడిగించకుండా ఏపీ ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్లాంట్ ప్రైవేటీకరణకు ఏపీ ప్రభుత్వం అనుకూలంగా ఉందనే సంకేతాలు కార్మికుల్లోకి వెళ్లే అవకాశం ఉందన్నారు.

సీఎం జగన్‌కు సీపీఐ లేఖ

ప్లాంట్ అవసరాల కోసం విజయనగరం జిల్లా గర్భాం వద్ద మాంగనీస్ కాపర్లి జిల్లాలోని కింతాడ లో క్వార్ట్జ్ గనున్నారు. ఈ గనుల నుంచి తీసిన మాంగనీస్, క్వార్ట్జ్, ఇనుకను విశాఖ స్టాంట్ వినియో చుకుంటోందని గతంలో ఈ గనులకు ఆటోమెటిక్‌గా గడువు పొడిగింపులు జరుగుతుండేదని, ఈ మధ్య మాత్రం అలా చేయడం లేదని సీపీ పేర్కొంది. దీనివల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌గా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్లాంట్ పూర్తిస్థాయిలో నడిపేందుకు అవసరమైన సహకారం అందించాలని ఏపీ ప్రభుత్వం గనుల లీజులు గడువు పొడిగించకుండా ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఫ్రైల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించక పోవడంతో ఉత్పత్తి ఖర్చు అధికంగా ఉన్న విషయం

(మిగతా 2లో)

చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది

పాడేరు, (విశాఖ సమాచారం): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా ఫలాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. చదువుకుంటేనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. బుధవారం ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుండి జగనన్న అమ్మఒడి నిధుల విడుదలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శాసన సభ్యులు అమ్మ ఒడి ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక కాఫీ హౌస్ నుండి తిలకించారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

(మిగతా 2లో)

గ్రీన్ హైడ్రోజన్ 2023పై జూలై 5 నుంచి 7 వరకు న్యూఢిల్లీలో అంతర్జాతీయ సదస్సు

విజయవాడ, (ఏఐబీ): మొత్తం గ్రీన్ హైడ్రోజన్ విలువ గొలుసులో ఇటీవలి పురోగతులు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించేందుకు ప్రపంచ శాస్త్రియ, పారిశ్రామిక సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం 2023 జూలై 5 - 7 తేదీలలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో గ్రీన్ హైడ్రోజన్ పై అంతర్జాతీయ సదస్సు (జిహెచ్2 -2023) ను నిర్వహిస్తోంది. ఈ రంగంలో అభివృద్ధి చెందుతున్న గ్రీన్ హైడ్రోజన్ ల్యాండ్ స్కేప్, ఇన్వేషన్ ఆధారిత పరిష్కారాలను అన్వేషించడానికి ఈ సదస్సు సంబంధిత రంగం భాగస్వాములకు వీలు కల్పిస్తుంది.

పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్, భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం భాగస్వామ్యంతో నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఈ సదస్సును నిర్వహిస్తోంది.

గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ ను మనం ఎలా స్థాపించవచ్చే అన్వేషించడం, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా డీకార్బనైజేషన్ కోసం ప్రపంచ లక్ష్యాలను చేరుకోవడానికి ఒక వ్యవస్థాగత విధానాన్ని పెంపొందించడం ఈ సదస్సు ప్రాథమిక లక్ష్యం. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, పంపిణీ, దిగువ అనువర్తనాలపై దృష్టి సారించి పరిశోధన పరస్పర చర్యలతో పాటు, గ్రీన్ ఫైనాన్సింగ్, మానవ వనరుల అప్ స్కిల్లింగ్ ఇంకా ఈ రంగంలో స్టార్టప్ బూస్టలపై కూడా ఈ సదస్సులో చర్చిస్తారు. ఈ రంగంలోని అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, నేర్చుకోవడానికి ఈ సదస్సు వీలు కల్పిస్తుంది.

కాన్ఫరెన్స్ వెబ్ సైట్ ఇక్కడ చూడండి: https://icgh.in.

సదస్సుకు సంబంధించిన సంక్షిప్త ప్రజెంటేషన్ ఇక్కడ చూడవచ్చు. కాన్ఫరెన్స్ బ్రోచర్ ను, కాన్ఫరెన్స్ ఫ్లయర్ ను ఇక్కడ చూడవచ్చు.

2070 నాటికి నెట్ జీరో లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడటానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమ, పరిశోధన కమ్యూనిటీలకు చెందిన దేశీయ ,అంతర్జాతీయ భాగస్వాములకు జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యతలను లోతుగా అధ్యయనం చేయడానికి సదస్సులో జరిగే వివిధ ఫీచర్ ప్లీనరీ చర్చలు, నిపుణుల ప్యానెల్ చర్చలు, సాంకేతిక చర్చలు దోహదపడతాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు, స్టార్టప్ లు, ఇతర వాటాదారులు తమ తాజా ఆవిష్కరణలు, ఉత్పత్తులు, సేవలు, ప్రాజెక్టులను ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక వేదికను అందిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ లో ఆసక్తి ఉన్న సంస్థలు ఎక్స్ పో వెబ్ సైట్ ను సందర్శించవచ్చు.

ఈ సదస్సు ప్రధాన ఉద్దేశాలు, లక్ష్యాలు:

- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, పంపిణీ, వినియోగం కోసం ఆర్థికంగా లాభదాయకమైన, సాంకేతికంగా సాధ్యమయ్యే, పర్యావరణ అనుకూల పరిష్కారాలను అన్వేషించడం.
- గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం.
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం కోసం ప్రపంచ ఉత్తమ పద్ధతులను పంచుకోవడం.
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం కోసం ప్రపంచ ఉత్తమ పద్ధతులను పంచుకోవడం.
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినియోగం కోసం ప్రపంచ ఉత్తమ పద్ధతులను పంచుకోవడం.

పంచాంగం

గురువారం 29-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మఋతువు
ఆషాఢ మాసం

తిథి : శు. ఏకాదశి రా. 10.25
నక్షత్రం : స్వాతి ప. 01.03
వర్జ్యం : సా. 06.44 ల 08.20

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179





(మొదటి పేజీ తరువాయిలు)

అమ్మఒడితో సంపూర్ణ అక్షరాస్యత

జిల్లా కురుపాం గ్రామం నుంచి జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు. జిల్లాలో సుమారు 1,70,467 మంది అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాతాలో 255 కోట్ల 70లక్షల 5వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అమ్మఒడి కి సంబంధించి అర్హత ఉండి ఎటువంటి కారణం చేతనైన రాకపోయి ఉంటే సంబంధిత సచివాలయంలో తెలియజేసినట్లు అయితే వారు పరిష్కరించి వచ్చే విడతలో మంజూరు అయ్యేటట్లు చర్యలు తీసుకుంటారన్నారు .

బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్వతిపురం-మన్యం జిల్లా కురుపం గ్రామం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని జగనన్న వాలంటీర్ల వీడత అమ్మఒడి కార్యక్రమం క్రింద రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో

రూ.6,392.9 కోట్లు బటన్ నొక్కి నేరుగా జమచేశారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో పెదగంట్యాడ మండలం నడుపూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా 1,70,467 మంది తల్లులకు రూ.255,70,05,000 /- మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులతో తో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

కె.సాయి ప్రేమ మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న అమ్మఒడి సాయంతో తన కూతురు చదువుకోవటానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని అన్నారు. మూడు సంవత్సరాలు నుండి క్రమం తప్పకుండా నగదు అందుతోందని సంతోషం వ్యక్తం చేసారు. పేద పిల్లల చదువుకు భరోసా ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని, జీవితాంతం ఆయన వెంట నడుస్తాం అన్నారు.

కె.త్రావణి మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వల్ల పేద ప్రజలు సంతోషంగా ఉంటున్నారు. నాకు ప్రతి ఏటా అమ్మ ఒడి క్రింద 15,000 రూపాయలు అందుతుంది.

ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , జిల్లా పరిషత్ వైర్ పర్సన్ జె. సుభద్ర , ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , డిసిఎంఎస్ వైర్ పర్సన్ పల్ల విస్సుకల్లి , డిఈఓ చంద్రకళ , సర్వ శిక్ష అభియాన్ ఎపిడి శ్రీనివాస రావు, కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో విద్యార్థులు వారి తల్లులు పాల్గొన్నారు.

రూ. కోట్ల విలువైన జీవీఎంసీ భూమిని కాజేశారు

తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. అనలు విషయానికి వస్తే, జీవీఎంసీ అనకాపల్లి జోన్లో టీఎస్ నెంబర్ 348లో ముసునపాలెటికి చెందిన 16 సెంట్ల భూమి ఉంది. గతంలో ముసునపల్ ఉద్యోగుల కోసం ఈ స్థలంలో ఏ ఇళ్లను సొసైటి కోసం హౌసింగ్ సొసైటీ సహకారంలో నిర్మించారు. ఇందులోని ఒక ఇంట్లో నివాసం ఉన్న తాడిమెట్ల వెంకట నర్సింహారావు 1991లో ఆ ఇంటిని స్వాధీనం చేసుకోడానికి అనకాపల్లి. పీడీఎం కోర్టులో డిగ్రీ పొందారు. ముసునపాలిటీ కోర్టులో ఓడిపోవడం వరకూ కథనం బాగానే నడిపించారు. అక్కడి నుంచి ముసునపల్ అధికారులతో చేతులు కలిపి అర సెంటు భూమికి వచ్చిన కోర్టు అర్థర్డ్ మొత్తం 300 గజాల స్థలాన్ని నరసింహారావు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించేసుకున్నారు. అదంతా ఒక ప్లాన్ ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వంలోనే పలకా నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి భూపిందర్ సింగ్ భల్లా మాట్లాడుతూ, జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లో ఔట్ రీచ్, పరిశ్రమ భాగస్వామ్యం అంతర్భాగమని అన్నారు. ఉత్పత్తి, పంపిణీ , నిల్వ వంటి విలువ గొలుసు లోని వివిధ దశలలో పరిశ్రమల పాత్రను కార్యదర్శి నొక్కి చెప్పారు. జాతీయ హరిత హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి , బలోపేతం చేయడానికి పరిష్కారాలను అన్వేషించడం లో ఉత్తమ ఆలోచనలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఈ సదస్సు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు.

"ఎలక్ట్రోలైజర్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి టెక్నాలజీ అడాప్షన్ కీలకం"

గ్రీన్ హైడ్రోజన్ పై జరిగే తొలి ప్రధాన కార్యక్రమం ఇదేనని కార్యదర్శి తెలిపారు. 2030 నాటికి సంవత్సరానికి 5 ఎంఎంటీ గ్రీన్ హైడ్రోజన్ ను ఉత్పత్తి చేయాలన్న నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ప్రాథమిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎలక్ట్రోలైజర్ ఉత్పత్తి సామర్థ్యం చాలా పరిమితంగా ఉందని, ఈ సామర్థ్యం భారత్ లో రావాల్సి ఉందన్నారు. దీని కోసం, ఎలక్ట్రోలైజర్ తయారీకి , తయారీ ప్రక్రియ , వివిధ వ్యక్తిగత భాగాల కోసం తగిన సాంకేతికను నేర్చుకోవడం, స్వీకరించడం చాలా ముఖ్యం. "ఈ ప్రక్రియ ద్వారా, విలువ గొలుసు వివిధ దశల కురిసి నిపుణులు మాట్లాడగల ఒక వేదికను మనం సృష్టిస్తున్నాము, తద్వారా మనం ఇతరుల నుండి నేర్చుకోవచ్చుబి ఇది ఉత్పత్తిని మాత్రమే కాకుండా, మార్కెటింగ్, భాగస్వామ్యాలను కూడా కలిగి ఉంటుంది. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ విజయానికి అవసరమైన మొత్తం విలువ గొలుసుపై మన దృష్టి ఉంది."

గ్రీన్ హైడ్రోజన్: గ్రీన్ అమ్మోనియాపై 48 ప్రాజెక్టులను భారత్ లో బహిరంగంగానే ప్రకటించినట్లు భల్లా మీడియా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. "ఏడాదికి 3.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే గ్రీన్ అమ్మోనియా గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. గ్రీన్ హైడ్రోజన్ అవకాశాలకు సంబంధించి పరిశ్రమ నుంచి చాలా ట్రాక్షన్ ఉంది."

ఆర్ అండ్ డీ కోసం పోకస్ ప్రాంతాలను నిర్ణయించడంలో, అవసరమైన ప్రమాణాలు, నిబంధనలపై కూడా ఈ సదస్సు మనకు మార్గనిర్దేశం చేస్తుందని కార్యదర్శి తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రమాణాలపై వర్కింగ్ గ్రూప్ ఇప్పటికే సుమారు 100 సిఫార్సులతో కూడిన నివేదికను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఇతర ప్రమాణాలకు సంబంధించిన సంస్థలకు సమర్పించిందని శ్రీ భల్లా తెలిపారు.

"గ్రీన్ హైడ్రోజన్ నిర్వచనం, గ్లోబల్ స్టాండర్డ్ అవసరాలపై ప్రభుత్వం పనిచేస్తోంది"

గ్రీన్ హైడ్రోజన్‌కు ఒక నిర్వచనంపై ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ కోసం కొన్ని అంతర్జాతీయ ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి కూడా ఈ సదస్సు సహాయపడుతుందని శ్రీ భల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ కు ప్రామాణిక నిర్వచనం లేదని, వివిధ దేశాలు, ప్రైవేటు సంస్థలు బహుళ నిర్వచనాలతో ముందుకు వస్తున్నాయని ఆయన అన్నారు.

ఇది అభివృద్ధి చెందుతున్న రంగం, కాబట్టి ప్రతి దేశం నేర్చుకుంటోంది, కాబట్టి గ్రీన్ హైడ్రోజన్ అని మనం నమ్మే దాని ఆధారంగా భారతదేశం ఒక నిర్వచనాన్ని తీసుకురాబోతోంది. చివరికి, గ్రీన్ హైడ్రోజన్ నిర్వచనంపై మనం ప్రపంచ ప్రమాణాలను కలిగి ఉండాలి. ఇది స్పష్టమైన ప్రారంభ , ముగింపు పాయింట్లను కలిగి ఉండాలి, తద్వారా మన ఇంధన మార్పు, గ్రీన్ హైడ్రోజన్ స్వీకరణను సమర్థవంతంగా అంచనా వేయవచ్చు.

25 సెషన్లు, 1,500 మందికి పైగా అంతర్జాతీయ, భారతీయ ప్రతినిధులు

గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ ఏర్పాటు లక్ష్యంగా మూడు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సులో దేశవిదేశాల నుంచి 1,500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటారు. గ్రీన్ హైడ్రోజన్ పై అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, యూరప్, భారత్ ల ప్రాంతీయ దృక్పథాలను కూడా ప్రతినిధులు వింటారు.

సదస్సులో డెమోలు, పి ఎస్ యు, ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్ ల ప్రోటో టైపులు, పీఓబీ, పీఓఏ నమూనాలు ఉంటాయి.

సదస్సు ప్రారంభ రోజు హైడ్రోజన్ ఉత్పత్తి- విద్యుద్విశ్లేషణ, జీవ మార్గాలుపీ హైడ్రోజన్ నిల్వ, పంపిణీ , ఇంధనం నింపడం హైడ్రోజన్ ఎనర్జీ ఎకోసిస్టమ్స్ అండ్ ఆపెర్ మెంట్‌బీ ఫ్యూయల్ సెల్స్, ఎలక్ట్రోలైజర్‌లు, కీలక మెటీరియల్స్, కాంపొనెంట్ లుబీ హైడ్రోజన్ ఉత్పత్తి - థర్మోకెమికల్ న్యూక్లియర్ / ఇతర దహనశీలతలో హైడ్రోజన్‌బీ ఇంటిగ్రేటెడ్ హైడ్రోజన్ సిస్టమ్స్ పరిశ్రమలలో హైడ్రోజన్ మొదలైన సెషన్లు, డిస్ట్రిబ్యూ షన్ అండ్ టెక్నాలజీపై ఒక ప్యానెల్ డిస్కషన్ ఉంటాయి.

అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నతంగా చదివించే బాధ్యతలు ముఖ్యమంత్రి జగనన్న చేపట్టారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నారని చెప్పారు. పిల్లలను పాఠశాలకు పంపించే బాధ్యత తలిదండ్రులపైనే ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, పాడేరు ఎంపిపి ఎస్. రత్నకుమారి, కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ బాబు, పాడేరు పలువురు జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాలి

మీకు తెలుసునని సీఎం జగనకు సీపీ నేతలు గుర్తు చేశారు. దీనికి తోడు ప్రభుత్వం కూడా గడువు పొడిగించకపోవడంతో విశాఖ స్టీల్ ప్లాంట్ల మరింత భారం పడుతోందని నేతలు ఉరాలించారు. సీ.ఎం తక్షణమే జోక్యం చేసుకుని ప్లాంట్ను సంబంధించిన గనుల లీజుల గడువు పొడి గింపునకు తక్షణమే తగిన ఆదేశాల్వాల్సిందిగా కోరారు. అదే విధంగా ప్లాంట్ అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిలో నడిపించేందుకు తగిన సహ -కారం అందించాలని ఆ లేఖలో బీఎం నేతలు, సీఎం జగన్కు విజ్ఞప్తి చేశారు.

చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది



అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష 1 వెయ్యి 170 మంది విద్యార్థులకు రూ.151 కోట్ల 75 లక్షల 50వేలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. అమ్మ ఒడిని సద్వినియోగం చేసుకుని చదువులో పాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఇంటర్మీడియట్ తరువాత విద్యార్థులు బయట ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలని స్పష్టం చేసారు. ఏజెన్సి నుండి బయటకు వెళితే పాటి ప్రపంచంపై అవగాహన వస్తుందన్నారు. జిల్లాలో 5.50 లక్షల మహిళా పాపులేషన్ ఉందని మారిపోతాయన్నారు. మహిళలు చదువుతో సమాజం రూపు రేఖలు ఉపాధ్యాయులు బాధత్యగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్య ప్రమాణాలు మరింత మెరుగు పడాలని అన్నారు.

పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. విద్యా రంగానికి రూ.62 వేల కోట్ల నిధులను బడ్జెట్లో కేటాయించారని పేర్కొన్నారు.

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, బూట్లు, టై విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు విద్యాదీవెన, వసతి దీవెన ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

74వ వార్డులో ఐదవ రోజు కొనసాగిన గడప గడపకు కార్యక్రమం

గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ పూర్తి సంతృప్తి చెందుతున్నారు కాబట్టే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గడప నుండి కూడా ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలుకుతున్నారని స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 74 వార్డు పరిధిలో బదర దయాల్ నగర్ కార్పొరేట్ కార్యాలయం వద్ద మాధుర స్వర్ణ మూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంతంలో ఆ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గడప నుండి ఎమ్మెల్యే నాగిరెడ్డికి, నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన రెడ్డికి, కార్పొరేటర్ వంశిరెడ్డిలకు ప్రజలందరూ సాదర స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేవా అని ఎమ్మెల్యే ఆరా తీశారు. స్థానికులనుండి పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆదేశించారు. కార్పొరేటర్ వంశిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంత శ్రమిస్తున్నారో అలాగే మన నియోజకవర్గంలో ప్రతి వార్డును సంపూర్ణ అభివృద్ధి పరిచేందుకు స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి కూడా అంతే కృషి చేస్తున్నారని అన్నారు. నియోజవర్గ ఇన్చార్జి తిప్పల దేవన రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గంలో ఉన్న అన్ని వార్డుల పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆదేశాలతో సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని దేవన రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి మారుడుపూడి పరదేశి ఏపీ రజకుల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ. రాష్ట్ర మహిళా కార్యదర్శి రోజా రాణి, ఎన్ వై నాయుడు, ఎన్ రాజారావు, సీకు రమణ, బొడ్డు గోవింద్, త్రినాథ్ రామ నూరి, ఎం గోవింద, పివిమ్ నాయుడు, పీఎం నాయుడు, గొరుసు రామలక్ష్మి, ఓమ్మ ఈశ్వరి, చిన్ని, రఘు, కోటేశ్వరరావు, జివిఎంసి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 29-06-2023

ప్రపంచ ఆర్థిక అంచనాలు

వచ్చే 10 సంవత్సరాలలో గ్లోబల్ ఎకానమీలో 20 ప్రధాన మార్పులు:-

1. చాలా మంది వ్యక్తులు ఒక దశాబ్దంపర కాలంలో కార్ల కొనుగోలును ఆపివేస్తారు (అన్ని ప్యాసింజర్ వాహనాలు 95 శాతం ప్రయాణించే స్వయంప్రతిపత్త (without driver) వాహనాలు, వ్యక్తులు కాదు, 2030 నాటికి.

2. వ్యక్తులు అస్తులను ఎక్కువగా అద్దెకు తీసుకుంటారు (వాటిని స్వంతం చేసుకోవడం కంటే) ఎందుకంటే వారు ఎప్పటికీ ఖచ్చితంగా ఉండరు, దీర్ఘకాలిక యాజమాన్యం ప్రయోజనక రంగా ఉంటుందా లేదా(నిలకడలేని, అసంబద్ధ ప్రభుత్వవిధానాల వలన) .

3. దూరవాణి ఖర్చు 'తదుపరి టెలికాం' అవుతుంది (దాదాపు ఉచితం).

4. చాలా కార్లు రీసైకిల్ స్టీల్‌తో తయారు చేయబడతాయి, దీని ఫలితంగా ఇనుప ఖనిజం కంపెనీలు అధిక నిల్వలతో నష్టాల ఊబిలో పడే అవకాశం ఉంది.

5. పెద్ద ఉక్కు రంగాలు బ్యాంకులకు రుణం తిరిగి చెల్లించలేకపోవచ్చు).

6. ఎలక్ట్రిక్ కార్లు, (సాధారణ పెట్రోలుతో నడిచే రకానికి 10,000తో పోలిస్తే) కేవలం 18 విడిభాగాలను కలిగి ఉంటాయి, ఇది ఆటోమొబైల్ విడిభాగాల పరిశ్రమ క్షీణతను వేగవంతం చేస్తుంది.

7. ఆటో కాంపొనెంట్ పరిశ్రమ పతనం మిశ్రమ లోహములు మరియు ఉక్కు రంగాన్ని (ఖనిజం మరియు ఫెర్రో మిశ్రమాలతో సహా) ప్రభావితం చేస్తుంది. పతనం తప్పదని హెచ్చరిక.

8. చమురు వినియోగం తగ్గితే (తొలగింపు అసంభవం) ఆయిల్ కంపెనీలు తమ రుణాలను తిరిగి చెల్లించలేకపోవచ్చు.

9. ఎలక్ట్రిక్ వాహనాలు దశాబ్దాల వారంటీతో వస్తాయి. అంటే మీరు వాహనాన్ని ఒకసారి కొనుగోలు చేస్తే, భవిష్యత్తులో మరొకటి కొనుగోలు చేయవలసిన అవసరం ఉండదు.

10. చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థలు (సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, రష్యా, నైజీరియా మొదలైనవి) పెద్ద ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తాయి.

11. ఈ దేశాల నుండి వచ్చే కొన్ని నిధులు (పీటితో ఏమి చేస్తారో మనకు తెలుసు. ie మతోన్మాదం, యుద్ధోన్మాదం వంటివి) అదృశ్య మవుతాయి మరియు ప్రపంచం మరింత ప్రశాంతమైన ప్రదేశంగా మారుతుంది.

12. నగదు లాభాలు అధికంగా ఉండే ఆటోమోటివ్ లూబ్రికెంట్ కంపెనీలు నిజంగా లూబ్రికేట్ చేయడానికి ఆధునీకరణ transmission వలన, ఈ లూబుల్స్ ఏమీ అవసరం లేదని కనుగొంటాయి.

13. 3D ప్రింటింగ్ అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వేతన అర్బిట్రేజీని సమం చేస్తుంది.

14. రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగాల అవకాశాలను తుడిచిపెట్టవచ్చు (ఉదా. బ్యాంకింగ్ సెక్టార్‌లో, రిక్రూటిమెంట్ కంటే వ్యాపారం అసమానంగా వృద్ధి చెందడం).

15. అనేక నైపుణ్యాలు వాడుకలో లేవు (ఉదాహరణకు శస్త్రచికిత్స) రోబోట్‌లు దీన్ని మంచి ఖచ్చితత్వంతో చేయగలవు.

16. పునరుత్పాదక శక్తి వనరుల వల్ల దీర్ఘకాలిక బొగ్గు క్షీణతను K-షేప్డ్ చేస్తుంది.

17. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించే పెద్ద బొగ్గు బెహెమాత్‌లు దివాలా కోసం దాఖలు చేస్తాయి (ఇప్పటికే జరుగుతోంది).

18. బ్యాంకులు వాస్తవ స్థలంగా కాకుండా వర్చువల్‌గా మారతాయి, బ్యాంకులు మానవ కార్మికుల భౌతిక కార్యకలాపాల కంటే ఆటోమేటెడ్ సిస్టమ్‌లుగా మారుతాయి.

19. సమృద్ధిగా ఉన్న డబ్బు మరియు సాపేక్షంగా పరిమిత వ్యయం కారణంగా ప్రపంచం ప్రతి ద్రవ్యోల్బణం వైపు కదులుతుంది.

20. కొత్త పదవీ విరమణ వయస్సు 50 సంవత్సరాలు (సగటు) అవుతుంది.

సార్వత్రిక ప్రాథమిక ఆదాయం నిజమైనది కావచ్చు.

ఈ మార్పుల కోసం మేజర్ ఇండస్ట్రీ ప్లేయర్‌లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారు మరియు తదనుగుణం గా ప్లాన్ చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క ఆధికారిక ట్విట్టర్ ఖాతా, యూట్యూబ్ ఛానల్ మరియు వెబ్‌సైట్‌లను సందర్శించండి

www.scr.indianrailways.gov.in ని సందర్శించండి

పత్రికా ప్రకటన సం 01/2023 (ప్రైవేట్‌సర్) తేదీ: 21-06-2023

దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్ యందు రిజర్వ్ మరియు అన్‌రిజర్వ్డ్ రైలు టిక్కెట్లు జారీ చేయుట కొరకు యాత్రీ టిక్కెట్ సువిధ కేంద్ర (ప్రైవేట్‌ఏజెన్సీలు నిర్వాహిస్తున్నారు.

ప్రకటన.

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా దక్షిణ మధ్య రైల్వే యొక్క విజయవాడ డివిజన్ యందు వివిధ ప్రదేశములలో రిజర్వ్ మరియు అన్ రిజర్వ్డ్ టిక్కెట్ జారీ చేయు కేంద్రములను నిర్వాహించుటకు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఆసక్తిగలవారు తమ ఏ స్థానంలో ప్రైవేట్‌ఏజెన్సీ నిర్వాహించదలచారో తెలియపరుస్తూ దరఖాస్తు చేయుకోవలెను.

అభ్యర్థన రైల్వే టిక్కెట్‌లని ఏజెంట్లు, రైల్ ట్రావెల్ సర్వీస్ ఏజెంట్లతో మహా (అర్‌టీఎస్‌లు), రైల్ ట్రావెల్ ఏజెంట్లు (ఆర్‌టీఎలు) మరియు జనరిక్‌రంగేతర టిక్కెట్ బుకింగ్ సేవలు (జిటిబిఎస్) మరియు భారతీయ రైల్వేల యొక్క ఇంటియస్ ట్రైన్ కేటరింగ్ లండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి), చేరియుమించలదివ ఏజెంట్లు, గతంలో ఏసిసెస్ వారు/ ప్రస్తుతం ఏసిసెస్ున్న వారు, కనీసం (2) సంవత్సరములు అనుభవం కలిగిన వారు ప్రైవేట్‌ఏజెన్సీ వర్గములకు దరఖాస్తు చేయుటకు అర్హులు.

దక్షిణ యొక్క విజయవాడ రైల్వేకాలనీ, పాయకాపురం మహా ప్రదేశాలు, లబ్బీపేట మరియు విజయవాడ దక్షిణ మధ్య రైల్వే యొక్క అధికారిక వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in యందు ఉంచబడినది.

కోరబడిన అన్ని దాక్యుమెంట్లు జతచేయబడిన దరఖాస్తు ఫారమును కవరులో ఉంచి ఆ కవరుపై "Application for operation of Yatri Ticket suvidha kendra (YTSK), చిరునామా మీరు దానిని అకమలంధ్రమింటలో కార్యు జనరల్ మేనేజర్ పోస్టు ద్వారా Sr. Divisional Commercial Manager, 1st Floor, DRM's Office Compound, Vijayawada Division, vijayawada-520003 చిరునామాకు పంపవలెను.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది : 26-07-2023 గం. 15.00 లకు ముందుగా. 26-07-2023, గం. 15.00 ల తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

దరఖాస్తులు పై కార్యాలయానికి చేరుటలో ఏదైనా జాప్యం జరిగితే అందుకు ప్రైవేట్ బాధ్యత వహించదు.

ఈ సందర్భంగా 12-07-2023 తేది : గం. 12.00 లకు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, మొదటి అంతస్తు, డీఆర్ఎం వారి కార్యాలయం కాంపౌండ్, విజయవాడ డివిజన్, విజయవాడ-520003 యందు ఒక ప్రీబిడ్ మీటింగ్ జరుపబడును. ప్రైవేట్‌ఏజెన్సీ ఫథకమునకు సంబంధించి ఏదైనా వివరణ కావలసిన వర్తకపరి ఏదైనా పరిచయము నాడు కార్యాలయం పనివేళలలో తెలుసుకొనవచ్చును.

ఏ దరఖాస్తునైనా ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు ఎటువంటి కారణము చూపవలసి విధియించు అధికారము రైల్వే అధికారులు పొందియున్నారు అని యున్నది. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములకు ఆస్కారం లేదు.

ఎన్‌వర్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ

A0977

దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే యొక్క ఆధికారిక ట్విట్టర్ ఖాతా, యూట్యూబ్ ఛానల్ మరియు వెబ్‌సైట్‌లను సందర్శించండి

www.scr.indianrailways.gov.in ని సందర్శించండి

ఈ-టెండరు నోటీసు నెం. 408 (టెండరుల/ దుబ్బు/జెఎన్‌ఓ) తే 28.06.2023

భారత సంకంకం చేసిన వారు భారత తెలిపిన పనుల కొరకు తేది : 21-07-2023 గం. 15.30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ఏ.నెం.: 1 టెండరు వరీ: 2579 ఎన్‌ఆర్‌డీఎమ్‌ఎన్: ఎస్ పని వివరణ : లిఖిత్-జోన్‌లలో సెక్షన్ యందు ఆర్‌ఓబ్ నెం. 73ఎ (లిమిట్ నెం. 275)ను ఆధునీకృత పథకం. అంచనా. విలువ: (రూ: 16206534/- జరీ సెక్యూరిటీ రూలలో (రూ: 231000/-

ఏ.నెం.: 2 టెండరు వరీ: 2580 ఎన్‌ఆర్‌డీఎమ్‌ఎన్: ఎస్ పని వివరణ : ఎవరుణ్ణు 1: పిటిసి-ఎన్‌టిసికి సెక్షన్‌లో లరియుం నెం. 181ం (లిమిట్ నెం. 65)ను ఆధునీకృత పథకం. ఎవరుణ్ణు 2 : ఎమ్‌ఎస్‌లను/ఎమ్‌ఎస్‌టి సెక్షన్‌లో లరియు తెలిపిన లోనియుంనను ఆధునీకృత పథకం (లిమిట్ నెం. 3,4,9,10,12,18,35 & 36) లంచనం. విలువ: (రూ: 18252562/- జరీ సెక్యూరిటీ రూలలో (రూ: 241300/-

ఏ.నెం.: 3 టెండరు వరీ: 2581 ఎన్‌ఆర్‌డీఎమ్‌ఎన్: ఎస్ పని వివరణ : ఎవరుణ్ణు 1: కంకిలి-ఎన్‌టిసికి సెక్షన్‌లో లరియుం నెం. 57ం (లిమిట్ నెం. 56)ను ఆధునీకృత పథకం. ఎవరుణ్ణు 2 : కంకిలి-ఎన్‌టిసికి సెక్షన్ యందు లరియుం నెం. 31ం (లిమిట్ నెం. 28)ను ఆధునీకృత పథకం. అంచనా. విలువ: (రూ: 24609265/- జరీ సెక్యూరిటీ రూలలో (రూ: 273100/-

1. ఈ-టెండు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ : 21-07-2023 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మరి వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.

2. పైనుల తరువాత సమాచారం/సవరణలు మా ఈ వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.

డివిజనల్ ఇంజనీర్ (వ్యతులు), గుంటూరు

ఈ-టెండరు నోటీసు నెం. 18-డిఫ్లెసిగ్-జెఎన్-ఎన్‌ఓటీ తేది. 28.06.2023

భారత సంకంకం చేసిన వారు భారత తెలిపిన పనుల కొరకు తేది : 13-07-2023 గం. 15.30 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

ఏ.నెం.: 1 టెండరు వరీ: 46 సెక్షన్: డిస్లెసిగ్/జెఎన్/జెఎన్‌ఓటీ పని వివరణ : ఉమ్మడి భారత్ ప్రైవేట్ పరిధిలో ప్రత్తిపాడు గుంటూరు డివిజన్ యందు రైల్వేస్థానిక ఖర్చ (జెఆర్-2, డిజి-2 & సిఎం-2) మిలక్తు లాభ సాధనంలో వివిధ పనులు. అంచనా. విలువ: (రూ: 16043867.43/- ధరావత్తు (రూ: 230200.00/-

ఏ.నెం.: 2 టెండరు వరీ: 47 సెక్షన్: డిస్లెసిగ్/జెఎన్/జెఎన్‌ఓటీ పని వివరణ : ఉమ్మడి భారత్ ప్రైవేట్ పరిధిలో ప్రత్తిపాడు గుంటూరు డివిజన్ యందు గుంటూరు స్టేషన్ యర్డ (రిఎన్ఎ) నం. 4 & 5) ఒక బహుళరేఖీ ప్లాట్‌ఫాం యొక్కయు గుంటూరు స్టేషన్‌(ఎన్) యందు యొక్కయు ప్లాట్‌ఫాం వివిధ పనులు.అంచనా. విలువ: (రూ: 15007483.84/- ధరావత్తు (రూ: 225400.00/-

1. ఈ-టెండు ఆన్‌లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ : 13-07-2023 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మరి వెబ్‌సైట్ www.ireps.gov.in సందర్శించండి.

డిప్యూటీ. చీఫ్ ఇంజనీర్, గుంతకల్లు

A0980

ఆంధ్రుల భూములు/వివరాలు/ సమాచారము, మరియు ఆంధ్రుల రాజకీయములు/ వార్తలకోసం కొరకు మా వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ని సందర్శించండి.

కల్తీలేని, నాణ్యమైన విత్తనాలు అందించాలి

విజయనగరం జిల్లాలో వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో గల వివిధ విత్తనాల, ఎరువులు మరియు పురుగు మందుల ప్రైవేటు డీలర్స్ యొక్క సమావేశం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించ బడినది. విజయనగరం జిల్లా లో గల 200 డీలర్స్ ఈ సమావేశానికి హాజరు అయ్యారు. ఇందులో భాగంగా నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను రైతుల ముంగిటనే అందించటం ప్రభుత్వ ఉద్దేశ్యం అని జిల్లా వ్యవసాయ అధికారి వి టి రామారావు తెలిపారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు ఎరువులు పురుగుమందులు అందించడం డీలర్ల యొక్క ప్రథమ కర్తవ్యంగా గుర్తించాలని తెలియజేశారు. ఎస్.హెచ్.ఓ మరియు మండల వ్యవసాయ అధికారితో కూడిన బృందం, విజిలెన్స్ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు కూడా డీలర్ పాయింట్లను తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తనిఖీ లలో వివిధ రిజిస్టర్ లు, ఇన్ వాయిస్ లు, స్టాక్ రిజిస్టర్ మరియు గిడ్డంగి నిల్వల పరిశీలన చేపట్టడం జరుగుతుందని అన్నారు. అమోదం పొందిన బయో ప్రొడక్ట్ లను మాత్రమే అమ్మకాలు జరపాలి అన్నారు. ప్రతి విత్తన లాట్ యొక్క మొలక శాతం పరీక్ష చేసి, మండల వ్యవసాయ అధికారి ఆమోదం పొందిన పిదప మాత్రమే అమ్మకాలు మొదలు పెట్టాలని అన్నారు. ఆలాగే బాన్ అయిన మరియు నాణ్యత లోపించిన ఎరువులు లేదా పురుగుమందుల వివరాలు సేకరించి వాట్స్ యాప్ గ్రూప్ ద్వారా అందరు డీలర్ లకు తెలిసే విధముగా ఏర్పాటు చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఏ విధమైన 6%ఠ% కేసు లు లేవని అన్నారు. అలాగే జిల్లా బోర్డర్ ఏరియా లో నకిలీ విత్తనాలు లేదా ఎరువులు వచ్చే అవకాశం వున్నందున జాగ్రత్త వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి విజిలెన్స్ శ్రీ కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ నాణ్యతలేని కల్తీ విత్తనాలు గాని పురుగుమందులు గాని ఎరువులు గాని ఏ డీలర్ విక్రయించినట్లు మాకు సమాచారం అందినచో, చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని, కావున డీలర్లు అందరూ నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు గరిష్టఅమ్మకపు ధరకు మాత్రమే విక్రయించాలని డీలర్లకు తెలియజేశారు. ఆదేవిధముగా వివిధ రిజిస్టర్ లను సక్రమముగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయసీజన్ మొదలైనందున డీలర్ లకు ఈ విషయాల పై అవగాహన కల్పించడం కోసం ఈ మీటింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు.

విజయనగరం పురుగుమందుల డీలర్ ల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తాము నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్ లను రైతులకు అందించి రైతుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వానికి సహకరిస్తామని, తమ స్థాయిలో కూడా ఒక మెనిటరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసి సీజన్లో తోటి డీలర్ లను నియంత్రిస్తామని అన్నారు.

అత్యున్నత స్థాయికి చేరిన మన విద్యాప్రమాణాలు

విజయనగరం: ఇచ్చిన మాటకు కట్టుబడి పథ కాలను ప్రారంభిం చడమే కాకుండా, వాటిని క్రమం తప్పకుండా అమ్మ ఒడి, వసతిగృహాలలో ఏకాకి కూడా అమ్మ ఒడి పథకం క్రింద, తల్లుల ఖాతాల్లో నగదు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ ఒడి నాలుగో విడతలో రాష్ట్రంలోని సుమారు 83,15,341 మంది విద్యార్థులకు, వారి తల్లుల ఖాతాలో రూ.6,392.94 కోట్లు విడుదల చేశారని, దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో 1,66,180 మంది విద్యార్థులకు, వారి తల్లుల ఖాతాలో రూ.249.27 కోట్లు జమ కానుందని వివరించారు. రాష్ట్రంలో ఈ నాలుగేళ్లలో కేవలం ఒక్క అమ్మ ఒడి పథకం కోసమే రూ.26,067 కోట్లు ఖర్చు చేశారంటే, విద్యాభివృద్ధిపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలన్న గొప్ప లక్ష్యంతో, పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్న ఆశయంతో ఎన్నో వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు.

విద్యారంగంలో అత్యున్నత ప్రమాణాలను సాధించేందుకు, జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, రాగి జావ పంపిణీ, ఆంగ్ల మాధ్యం, సిబిఎస్ఈ సిలబస్, ట్యాబ్‌ల పంపిణీ, స్కూల్ టిచిల ఏర్పాటు, బైజూస్ కంటెంట్, కెజిబివిలను ఇంటర్ వరకు స్థాయి పెంపు, కొత్త కళాశాలల ఏర్పాటు, నాడు నేడు తదితర కార్యక్రమాలను అమలు చేయడం, దేశంలో ఒక జగన్ మోహనరెడ్డికే చెల్లిందన్నారు.

SPIEF 2023లో చర్చించబడిన రక్షిత ఆర్కిటిక్ ప్రాంతాల స్థిరమైన అభివృద్ధి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్కిటిక్‌లోని పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ మరియు ప్రత్యేకంగా రక్షిత సహజ ప్రాంతాలను అభివృద్ధి చేసే అవకాశాలు "రష్యన్ ఆర్కిటిక్ - ఫొకల్ పాయింట్" సెషన్‌లో చర్చించబడ్డాయి. 21వ శతాబ్దంలో రక్షిత ప్రాంతాలు" సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫొరమ్ సందర్భంగా నిర్వహించబడింది. ఈ ఈవెంట్ 2021-2023లో ఆర్కిటిక్ కౌన్సిలకు రష్యా అధ్యక్షుడిగా ఉంది, రోస్కాంగ్రెస్ ఫౌండేషన్ ప్లీనరీ ఈవెంట్‌లో నిర్వాహకుడు.

"ఆర్థిక ఆపరేటర్లు, వారి బాధ్యతాయుతమైన ESG పద్ధతులు మరియు ప్రాంతాల పాత్రను ఏకీకృతం చేయడం కోసం ఒక సమగ్ర కార్యాచరణను అభివృద్ధి చేయడం చాలా ముఖ్యం. మేము నిజంగా అలాంటి భావనను రూపొందించినట్లయితే, ఆర్కిటిక్ ప్రాంతం యొక్క నిజమైన స్థిరమైన అభివృద్ధిని మేము నిర్ధారించగలము, ఆర్థిక, పర్యావరణ మరియు సామాజిక ఎజెండాను సమతుల్యం చేస్తాము. ఈ ప్రాంతంలో అంతర్జాతీయ సహకారాన్ని అందించడం కూడా చాలా కీలకం" అని రష్యన్ ఫెడరేషన్ యొక్క విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాయబారి మరియు సీనియర్ ఆర్కిటిక్ అధికారుల చైర్ అయిన నికోలాస్ కొర్చునోవ్ అన్నారు.

ఆర్కిటిక్ అంతటా జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో రష్యా యొక్క ఆర్కిటిక్ ప్రాంతాల ప్రత్యేక పాత్రను అతను ఎత్తి చూపాడు, %ర్ర∙జుఖీ% సెషన్ జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి ప్రాంతీయ ప్రయత్నాల గురించి విస్తృత చర్చను ప్రేరేపిస్తుందని ఆశిస్తూ, ఆర్థిక ఆపరేటర్లతో సహకారం కోసం ఉత్తమ పద్ధతులు మరియు సిఫార్సులను పంచుకునే ఉద్దేశ్యంతో.

"మేము ఆర్థిక అభివృద్ధి గురించి చాలా మాట్లాడతాము, ఇది విజయానికి చాలా కీలకం. కానీ ఆర్థికాభివృద్ధి మరియు జీవవైవిధ్య పరిరక్షణ మధ్య సమతుల్యతను కనుగొనడానికి ప్రతి ప్రయత్నం చేయాలి. ముర్మాన్స్క్ ప్రాంతం వంటి ఇప్పటికే అభివృద్ధి చేయబడిన మరియు ప్రభావవంతంగా నిరూపించబడిన అభ్యాసాలను తప్పనిసరిగా పారుస ప్రాంతాలకు విస్తరించాలి. గ్లోబల్ టూరిజం డెవలప్‌మెంట్ పద్ధతులను అధ్యయనం చేయడం కూడా చాలా ముఖ్యమైనది: ఒక భూభాగం కోసం గరిష్ట వినోద సామర్థ్యం మరియు అనుమతించదగిన వినోద భారాన్ని లెక్కించాలి" అని స్టేట్ డూమా డిప్యూటీ మరియు రష్యాకు %ఖవి% గుడ్విల్ అంబాసిడర్ వ్యాచెస్లావ్ ఫెటిసోవ్ నొక్కిచెప్పారు.

ఇరినా మకనోవా, రష్యన్ ఫెడరేషన్ యొక్క సహజ వనరులు మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖలో ప్రత్యేకంగా రక్షిత సహజ ప్రాంతాల అభివృద్ధి కోసం స్టేట్ పాలసీ అండ్ రెగ్యులేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్, రవాణా రౌలభ్యం, పేరుకుపోయిన నష్టాన్ని తొలగించడం మరియు పరిశ్రమలోకి కొత్త సిబ్బందిని నియమించడం.

పశుగణాభివృద్ధి సంస్థ నూతన కార్యవర్గం

విజయనగరం: జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వారి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. బెల్లాన బంగారు వాయుడు మరియు కార్యవర్గ సభ్యులుకెతవీరన్న, జి.లక్ష్మణ, వెంకట లక్ష్మి, పైతిళ్లి, మెరువుల గోపాలం, బుగత రమణ, మరియు ఇతర సభ్యులు కొల్లి శ్రీను, సింహాచలం, గౌరమ్మ వెంకట సత్యవతి, చిట్టినాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్జిక్యూటివ్ ఆఫీసరు డాక్టర్ ఎన్ దామోదర రావు పాల్గొనగా, పీఠికి గౌరవ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వారు అభినందిస్తూ పాడి పశువుల మరియు పాల ఉత్పత్తి లో మెరుగైన సేవలు అందిచవలసినదిగా సూచించారు

ఏ.పి.పి.ఎస్.సి. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

విజయనగరం: రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ పోస్టుల భర్తీలో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానంపై పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లాలోని అభ్యర్థులకు పది రోజుల్లోగా పరీక్ష కేంద్రం, పరీక్ష సమయం వివరాలను తెలియజేయాలని చెప్పారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి నియామక ఉత్తర్వులు అందజేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఏ.పి.ఎస్.ఎస్.సి. పరీక్షపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, జిల్లా పరిషత్ ఇన్ ఛార్జ్ సి.ఇ.ఒ. రాజ్ కుమార్, విద్యా శాఖ పరీక్షల సహాయ సంచాలకులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ రిసర్చ్ ఫౌండేషన్ బిల్లు 2023 ను పార్లమెంటు లో ప్రవేశపెట్టడానికి ఆమోదం తెలియ జేసిన మంత్రిమండలి

విజయవాడ, (పిఐబి): నేషనల్ రిసర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) బిల్లు, 2023 ను పార్లమెంటు లో ప్రవేశపెట్టడాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న ఈ రోజు న సమావేశమైన కేంద్ర మంత్రిమండలి ఆమోదాన్ని తెలియ జేసింది. ఈ బిల్లు ఆమోదాన్ని పొందిన అనంతరం ఎన్ఆర్ఎఫ్ ను స్థాపించడాని కి బాట ను పరుస్తుంది. ఈ ఫౌండేషన్ భారతదేశం లోని విశ్వవిద్యాలయాలు, కళాశాల లు, పరిశోధన సంస్థ లు మరియు ఆర్ ఎండ్ డి ప్రయోగశాల లు అస్తిపంటి లో పరిశోధన కు మరియు అభివృద్ధి (ఆర్ ఎండ్ డి) కి అంకురార్పణ, ఎదుగుదల, ప్రోత్సాహం అందజేత ప్రక్రియల తో పరిశోధన మరియు నూతన ఆవిష్కరణ లతో ముడిపడినటుపంటి సంస్కృతి ని పెంపొందింప జేస్తుంది.

ఈ బిల్లు కు పార్లమెంటు లో ఆమోదం లభించిన అనంతరం, జాతియ విద్య విధానం (ఎన్ఇపి) యొక్క సిఫారసుల కు అనుగుణం గా దేశం లో పరిశోధన లకు ఉన్నత స్థాయి వ్యూహాత్మకమైన దిశ ను అందించడం కోసం ఎన్ఆర్ఎఫ్ పేరిట ఒక ఆత్యున్నత విభాగాన్ని ఏర్పాటు చేయిస్తుంది. ఈ ఆత్యున్నత విభాగాన్ని మొత్తం అంచనా వ్యయం అయిదేళ్ల లో (2023-28 సంవత్సరాల మధ్య) 50,000 కోట్ల రూపాయలు ఉంటుంది.

ఎన్ఆర్ఎఫ్ కు పరిపాలన విభాగం గా ద డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ ఎండ్ టెక్నాలజీ (డిఎస్ టి) వ్యవహరిస్తుంది. దీనిని వేరు వేరు విభాగాల లో ప్రసిద్ధ పరిశోధకులు మరియు వృత్తి కుశలురు సభ్యులుగా ఉండేటటువంటి ఒక పాలక మండలి పాలిస్తుంది. ఎన్ఆర్ఎఫ్ యొక్క కార్యక్రమం విస్తరం గా ఉండబోతుంది. దీని ప్రభావం అన్ని మంత్రిత్వ శాఖల పై ఉంటుంది. బోర్డు కు ఎక్స్-అఫీషియో ప్రెసిడెంటుగా ప్రధాన మంత్రి వ్యవహరిస్తారు. మరి అంతేకాకుండా, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం శాఖ ల కేంద్ర మంత్రి, విద్య శాఖ కేంద్ర మంత్రి, వీరు ఇద్దరు ఎక్స్-అఫీషియో ప్రెసిడెంటులు గా ఉంటారు. భారతదేశ ప్రభుత్వాని కి ముఖ్య విజ్ఞాన శాస్త్ర విషయల సలహాదారు యొక్క అధ్యక్షత న ఏర్పడేటటువంటి ఒక కార్యనిర్వహణ మండలి అనేది ఎన్ఆర్ఎఫ్ యొక్క పరిపీరు ను పర్యవేక్షిస్తుంది.

ఎన్ఆర్ఎఫ్ పరిశ్రమ లో, విద్య రంగం లో, ప్రభుత్వ విభాగాల లో మరియు పరిశోధన సంస్థల లో పరస్పరం సహకార ప్రధానమైన కార్యకలాపాల కు దోహదం చేస్తుంది. విజ్ఞాన శాస్త్రం మరియు తత్సంబంధిత మంత్రిత్వ శాఖల కు అదనం గా పరిశ్రమలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వాటి వంతు తోడ్పాటును అందించడం కోసం ఒక ఇంటర్ ఫేస్ మెకానిజమ్ ను ఎన్ఆర్ఎఫ్ ఏర్పరుస్తుంది. పరిశోధన మరియు అభివృద్ధి ఆర్ & డి రంగం లో సహకారాన్ని ప్రోత్సహించడాని కి పరిశ్రమ చేసే వ్యయాన్ని పెంపొందించ చేయడాని కి ఏలుగా ఒక నియంత్రణ ప్రక్రియ ను అమలు లో తీసుకు రావడం తో పాటు ఒక విధాన పరమైన ప్రేమ వర్క్ ను ఏర్పాటు చేయడం అనే అంశాల పై కూడా ఇది ప్రత్యేక శ్రద్ధ ను వహిస్తుంది.

పార్లమెంటు లో ఒక చట్టాన్ని చేయడం ద్వారా 2008 వ సంవత్సరం లో నెలకొల్పిన సైన్స్ ఎండ్ ఇంజినియరింగ్ రిసర్చ్ బోర్డు (ఎస్ఇఆర్ బి) ని కూడా ఈ బిల్లు రద్దు చేస్తున్నది.

టమాటాలకు బదులు ఇవి వాడి చూడండి

టమాట ధర రోజురోజుకు పెరుగుతోంది. నేడు కిలో టమాట రూ.100 పలుకుతోంది. వర్షాభావంతో టమాటా సరఫరా లేకపోవడంతో అలాంటి పరిస్థితి నెలకొంది. టమాటా ధర పెరగడంతో సామాన్యులు నిత్యం వంటలో టమాటాను వినియోగించుకో లేకపోతున్నారు. కానీ భారతీయ వంటలలో టమోటాలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. భారతీయ వంటకాలకు ప్రత్యేకమైన రుచి రావడానికి టమోటాలు కూడా ప్రధాన కారణం.

అలాంటి టమాటాలు నేడు అధిక ధరకు అమ్ముడు పుతున్నందున అందరూ అంత డబ్బు వెచ్చించి టమాటాను వంటల్లో వినియోగించలేరు. మరికొంత మందికేమో టమోటాలు కూడా కొనలేని పరిస్థితి. అటువంటి పరిస్థితిలో టమోటాలకు ఉత్తమ ప్రత్యామ్నాయం ఏమిటో తెలుసుకొని వాటిని ఉపయోగించడం తెలివైనది.

ఎర్ర మిరపకాయలు (ఎర్ర కాప్సికమ్) : టమోటాలకు మంచి ప్రత్యామ్నాయం ఎర్ర మిరపకాయలు. మీరు రోజూ శాండ్‌విచ్‌లు మరియు సలాడ్‌లు తినేవారైతే, వాటిలో టమోటాలకు బదులుగా రెడ్ బెల్ పెప్పర్‌లను (ఎర్ర కాప్సికమ్‌ను) ఉపయో గించవచ్చు మరియు అవి వండినప్పుడు టొమాటో లాంటి రంగు మరియు ఆకృతిని కలిగి ఉంటాయి. అదనపు రుచి కోసం, ఎర్ర మిరపకాయ పేస్ట్ లేదా ఎర్ర మిరపకాయలను చక్కెర, నిమ్మరసం మరియు ఉప్పుతో కలిపి టమోటాలకు ప్రత్యామ్నాయంగా ఉపయో గించవచ్చు.

పెరుగు: భారతీయ వంటలలో టమోటాలకు పెరుగు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. ఈ పెరుగు గ్రేవీకి మందాన్ని మరియు సరైన మొత్తంలో పుల్లని రుచిని ఇస్తుంది. కాబట్టి టొమాటోలను వంటలలో ఉపయోగించలేమని అందోళన చెందాల్సిన అవసరం లేదు. ఉడుకుతు న్నప్పుడు చివర్లో కాస్త పెరుగు వేయాలి.

పనుపు గుమ్మడికాయ: ప్రస్తుత టొమాటో ధరలు మిమ్మల్ని షాక్‌కి గురి చేసి ఉండవచ్చు. కానీ ఈ టమోటాకు ఉత్తమ ప్రత్యామ్నాయం గుమ్మడికాయ. ముఖ్యంగా గుమ్మడికాయను గుజ్జు రూపంలో కలపాలి. ఇది డిష్‌కి కొద్దిగా తీపి మరియు క్రీము ఆకృతిని ఇస్తుంది.

టొమాటో కెచప్: ఈ ప్రత్యామ్నాయాన్ని అన్ని వంటలలో ఉపయోగించ లేనప్పటికీ, టొమాటో కెచప్‌ను వంటలో కొంత తీపి అవసరమయ్యే చోట ఉపయోగించవచ్చు. శాండ్‌విచ్ చేసేటప్పుడు మీరు దీని పొరను కూడా జోడించవచ్చు. ఇది శాండ్‌విచ్‌కు టమోటా రుచిని ఇస్తుంది.

వెనిగర్: టమోటాల తర్వాత, ప్రత్యేకమైన పుల్లని రుచి కలిగిన ఏకైక పదార్థం వెనిగర్ మరియు యాపిల్ సైడర్ వెనిగర్‌లు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వెనిగర్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, పేగు ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది.

చింతపండు: టొమాటో తర్వాత పుల్లని ఆహార పదార్థాలలో చింతపండు రెండవ స్థానంలో ఉంది. చింతపండు రుచి టొమాటో రుచిని పోలి ఉంటుంది. కాబట్టి మీరు ఉడికించేటప్పుడు, స్యూస్ మరియు ఫ్రైలలో టమోటాలకు బదులుగా చింతపండును ఉపయోగించడం మంచిది.

యాలకుల పొడి: టొమాటోకు పుల్లటి రుచి ఉన్నట్లే, యాలకుల పొడి పుల్లని రుచిని కలిగి ఉంటుంది. మీ ఇంట్లో టమోటాలు లేనప్పుడు, ఆహారంలో కొంచెం యాలకుల పొడిని జోడించడం వల్ల ఆహారానికి రుచి వస్తుంది.

చీజ్: టొమాటోలు మరియు చీజ్ రెండూ డిష్‌కి అద్భుతమైన రుచిని అందిస్తాయి. మీరు శాండ్‌విచ్‌లు లేదా సలాడ్‌లను తయారు చేస్తున్నప్పుడు, మీకు టొమాటో లాంటి ఫ్లేవర్ కావాలంటే, కొంచెం తురిమిన చీజ్ జోడించండి. ఇది శాండ్‌విచ్ లేదా సలాడ్ రుచిని అద్భుతంగా చేస్తుంది.

ఒంటి నొప్పులకు వంటింటి ఉపశమనం

కొన్నిసార్లు శరీర నొప్పులు సర్వసాధారణం. కానీ మెడ మరియు కీళ్ల నొప్పులు మీకు చాలా ఇబ్బందిని కలిగిస్తాయి. మన శరీరంలోని ఏ భాగానైనా నొప్పి అనిపించినప్పుడల్లా తక్షణ ఉపశమనం కోసం మనం తరచుగా మాత్రలు తీసుకుంటాము. సూచించిన నొప్పి మందులు తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

అయితే మీరు మీ స్వంత వంటగది నుండి నొప్పిని ఎదుర్కోవటానికి కొన్ని ఇంటి వైద్యాన్ని ప్రయత్నించవచ్చు. ఎందుకంటే ఎక్కువ మాత్రలు వేసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. కొన్నిసార్లు ఇది మీకు దుష్ప్రభావాలను కలిగిస్తుంది. కానీ, సహజ ఉత్పత్తులు మీకు ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించవు.

సహజ నివారణలు మన శరీరానికి అద్భుతాలు చేస్తాయి మరియు దీర్ఘకాలంలో దుష్ప్రభావాలను కలిగించే యాంటీబయాటిక్స్ తీసుకోవడం నుండి మనలను కాపాడతాయి. ఈ వ్యాసంలో మీకు సహాయపడే సహజ నొప్పి నివారణ ఉత్పత్తుల గురించి తెలుసుకోండి.

అల్లం: ఆయుర్వేద మరియు ఇంటి వైద్యంలో ఉపయోగించే ముఖ్యమైన పదార్థం. నొప్పి నివారణకు ఉపయోగిస్తారు, అల్లం యాంటి ఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో మొత్తం వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. వికారం మరియు చలన అనారోగ్యానికి చికిత్స చేయడంలో సహాయ పడటమే కాకుండా, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో మరియు కణాల పెరుగు దలను ప్రోత్సహించడంలో కూడా సహాయపడుతుంది.

పంటి నొప్పి, కీళ్ల నొప్పులకు అల్లం మంచి ఉపశమనాన్ని అందిస్తుంది. గట్ హెల్త్ పరంగా, ఇది జీర్ణ చలన శీలతను పెంచ డానికి మరియు మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయ పడుతుంది. కాబట్టి నొప్పిని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా, అల్లం మీ బరువును తగ్గించడంలో కూడా సహాయప డుతుంది.

పసుపు: భారతీయ వంటలలో పసుపు చాలా ప్రసిద్ధమైన మసాలా. పసుపులో వివిధ ఔషధ గుణాలు ఉన్నాయి మరియు వివిధ ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయ పడుతుంది. పసుపులో ఉండే ప్రధాన పదార్థమైన కర్కుమిన్ నొప్పిని తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి మీ రోజువారీ వంటలలో పసుపును ఉపయోగించడం మర్చిపోవద్దు.

శొంఠి నిరోధక ఆహారంగా పసుపు రుమటాయిడ్ ఆర్థరైటిస్, శస్త్రచికిత్స అనంతర వాపు, క్రోన్'స్ వ్యాధి, ప్రబోత్పత్తి పెద్దపేగు శోథ, ప్రకోప పేగు సిండ్రోమ్ మరియు కడుపు పూతల చికిత్సలో సహాయపడుతుంది. అలాగే, ఇది కాలేయ పనితీరును పెంచడంలో సహాయపడుతుంది మరియు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

పుదీనా చెర్రీ: ఫైటోన్యూట్రియెంట్స్, ఆర్గానిక్ యాసిడ్స్ మరియు అనేక కెరోటినాయిడ్స్ యొక్క పవర్‌హౌస్‌గా చెర్రీస్ అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్‌ను కలిగి ఉంటాయి. అలాగే, ఇందులో పొటాషియం, విటమిన్ సి మరియు మెలటోనిన్ ఉన్నాయి. చెర్రీస్ తీసుకోవడం వల్ల మెడ నొప్పి మరియు కీళ్ల నొప్పులు తగ్గుతాయి. రాత్రిపూట నిద్రించడానికి చెర్రీ రసాన్ని తీసుకోవడం వల్ల మీరు మంచి నిద్రను పొందవచ్చు.

కారవే విత్తనాలు : కారవే గింజలు జీర్ణ క్రియను మెరుగుపరచడంలో సహాయ పడతాయి మరియు అజీర్ణం, ఉబ్బరం మరియు అపానవాయువు వల్ల కలిగే నొప్పిని నియంత్రిస్తాయి. ఈ విత్తనాలతో తయారు చేసిన టీ చిన్న ప్రేగులలో బ్యాక్టీరియా పెరుగుదలలో బాధపడేవారికి ప్రయోజన కరంగా ఉంటుంది.

పుదీనా నూనె: ప్రకోప ప్రేగు సిండ్రోమ్‌తో బాధపడుతున్న వ్యక్తులకు పిప్పరమెంటు నూనె ఒక అద్భుతమైన నొప్పి నివారిణి. కానీ, మీకు యాసిడ్ రిఫ్లక్స్ సమస్య ఉంటే మీరు దానిని ఉపయోగించకుండా ఉండాలి. అలాగే, మీకు కీళ్ల మరియు మెడ నొప్పి ఉంటే మీరు పిప్పరమెంటు నూనెను విస్తారంగా ఉపయో గించవచ్చు.

ఒరేగానో నూనె: ఒరేగానో ఆయిల్ ఒక యాంటీమైక్రోబయల్ ఏజెంట్. జీర్ణ సమస్యలకు బాగా పనిచేసే ఒరేగానో నూనెను అద్భుతమైన సప్లిమెంట్‌గా ఉపయో గించవచ్చు. ఇది వాపు, కండరాల నొప్పులు మరియు గ్యాస్ట్రిక్ సమస్యల వల్ల కలిగే నొప్పిని తగ్గిస్తుంది. ప్రయోజనకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహించడంతో పాటు, ఒరేగానో నూనెను నొప్పి నివారణగా కూడా ఉపయోగిస్తారు.

లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్: లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ సహజంగా నొప్పిని తగ్గిస్తుంది. లావెండర్ ఆయిల్ నొప్పిని తగ్గించడానికి, బాగా నిద్రించడానికి మరియు ఆందోళన యొక్క ఏదైనా లక్షణాలను తగ్గించడానికి ఉపయోగించవచ్చు. లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ పీల్చడం వల్ల మైగ్రేన్‌లతో సంబంధం ఉన్న నొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు.

పై పదార్థాలన్నీ సహజసిద్ధమైనవే. నొప్పి అధికంగా మరియు దీర్ఘకాలికంగా కొనసాగితే, వెంటనే వైద్య సహాయం తీసుకోవడం మంచిది. నొప్పి తగ్గడానికి వైద్యులు సూచించిన మందులు తీసుకోండి. నొప్పి సాధారణంగా ఉన్నప్పుడు మీరు ఈ సహజ నివారణలను ఉపయోగించవచ్చు.

భోజనాలకు 4 ఆకులు

పూర్వ కాలంలో లోహపు పాత్రలు కనిపెట్టకముందు. ప్రజలు తమ భోజనం కోసం ఆకులను ఉపయోగించేవారు. క్రమంగా బంగారం, వెండి, రాగి, ఇత్తడి, కాంస్య, తరువాత ఉక్కు వంటి వివిధ లోహాలతో పాత్రలను తయారు చేయడం నేర్చుకున్నారు. ఆయుర్వేదం కూడా ఆకులలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తుంది. పురాతన కాలం నుండి ఆకులలో ఆహారం తినడం ఆరోగ్యానికి మంచిదని, ఆర్థికంగా కూడా మంచిదని చెబుతున్నారు. పూజలు, వివాహం, శు భకార్యాలు, ఎలాంటి విందు భోజన కార్యక్రమాలు జరిగినా కూడా ప్రజలు ఈ ఆకుల్లోనే తినేవారు.

ముఖ్యంగా అరటి ఆకులను ఎక్కువగా ఉపయోగిస్తారు. కానీ, భోజనాల కోసం అరటి ఆకులే కాకుండా మరిన్ని ఆకులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? అలాంటి ఆకుల్లో ఆహారాన్ని తినడం, వడ్డించటం కూడా పవిత్రమైనదిగా, ఆరోగ్యకరమైనదిగా పరిగణి స్తున్నారు ఆరోగ్య, ఆయుర్వేద నిపుణులు. అలాంటి ఆకుల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

అరటి ఆకు: నేటికీ దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో అరటి ఆకులో తినడం ఒక నియమం. మీరు సౌత్ ఇండియన్ రెస్టారెంట్‌కి వెళ్ళినప్పుడు, వారు వారి సంప్రదాయం, సంస్కృతి ప్రకారం అరటి ఆకులో భోజనం చేస్తారు. దక్షిణ భారతదేశం కాకుండా అనేక ఇతర ప్రాంతాలలో అరటి ఆకులలో ఆహారం తీసుకుంటారు. ఇది బయోడిగ్రేడబుల్, డిస్పోజబుల్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గిస్తుంది కాబట్టి ఇది పర్యావరణ అనుకూల ఎంపిక. అదనంగా అరటి ఆకు సహజమైన మైనపు పూత ఆహారానికి సూక్ష్మమైన రుచిని అందిస్తుంది. అయితే, దాని యాంటీమైక్రోబయల్ లక్షణాలు జీర్ణక్రియలో సమర్థవంతంగా సహాయపడతాయి. మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

మోదుగ ఆకు, బేకు ఆకులు: మోదుగ, బేకు ఆకులు పరిమాణంలో పెద్దవి, గట్టిగా ఉంటాయి. ఇందులో తినడం చాలా సులభం. మీరు ఈ ఆకులను ఎక్కువగా గ్రామీణ, అటవీ ప్రాంతాలలో చూస్తుంటారు. దీని కలప ఫర్నిచర్ తయారీకి ఉపయోగించబడుతుంది. ఇది అత్యంత ఖరీదైన చెక్కలలో ఒకటి. పీటిని సాధారణంగా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్ ప్రాంతాలలో ఉపయో గిస్తారు. సాల్, బేకు ఆకులు రెండూ సహజ యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఆహారంపై హానికరమైన బ్యాక్టీరియా పెరుగు దలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఈ ఆకులు ఆహారానికి సూక్ష్మమైన రుచిని అందిస్తాయి. మొత్తం రుచి అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా, సాల్, బేకు ఆకులను ప్లేట్లుగా ఉపయోగించడం పర్యావరణ అనుకూలమైనది. ఎందుకంటే అవి బయోడిగ్రేడబుల్, ప్లాస్టిక్ వ్యర్థాలకు దోహదం చేయవు.

పలావ్ ఆకు : పలావ్ ఆకు చాలా పవిత్రమైనది. తినడానికి శ్రేయస్కరం. అంతేకాకుండా దాని ఆకులలో ప్రసాదాన్ని దేవునికి సమర్పించడం చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. నేటికీ ఈ పచ్చి ఆకులను సేకరించి వాటిలో 'పాత్రవల్లె' తయారు చేసి విక్రయించే వారు చాలా మంది ఉన్నారు. ఈ ఆకు యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కూడిన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయ పడుతుందని, ఆకలిని మెరుగుపరుస్తుందని, మొత్తం శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. అదనంగా, పలాష్ ఆకులను ప్లేట్లుగా ఉపయోగించడం పర్యావరణ అనుకూలమైనది. ఎందుకంటే అవి బయో డిగ్రేడబుల్ మరియు స్థిరంగా ఉంటాయి.

మీకు తామర పువ్వు, ఆకులు బాగా తెలుసు. మీరు తామర పండు లేదా పొఢార కూడా తినొచ్చు. తామర ఆకుల గురించి మీకు తెలుసా? సాధారణంగా, తామర పువ్వును లక్ష్మి దేవిని పూజించడానికి ఉపయోగిస్తారు. కానీ ఈ ఆకులు ఆహారాన్ని అందించేందుకు వినియోగించే ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ ఆకులు వాటి సహజ ఫైటోకెమికల్, స్వీయ-శుభ్రపరిచే లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి నీటిని తిప్పికొట్టడానికి, ఆహారాన్ని ఉపరితలాలకు అంటుకోకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అవి యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది మొత్తం మంచి ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడుతుంది. అంతేకాకుండా, తామర ఆకు యొక్క ప్రత్యేకమైన సువాసన భోజన అనుభవాన్ని మెరుగుపరుస్తుంది!

ఎర్ర రక్త కణాలను పెంచే 'లిచీ' పండు

లిచీ పండు తిన్న వారికి రక్తహీనత దరిచేరదు. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరగడం వల్ల రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు త్వరగా బరువు తగ్గడంలో లిచీ సహాయపడుతుంది. లిచీ పండులో ఫైబర్, వాటర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ స్వీట్ ఫ్రూట్ మన శరీరంలోని అనవసరమైన కొవ్వులను తొలగించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

బయటికి కరుకుగా కనిపించే వ్యక్తులు లిచీ పండులా చాలా మృదుస్వభావం కలిగి ఉంటారు. ఈ పండు చాలా చిప్పదిగా కనిపించినప్పటికీ లిచీలో పెద్ద వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. ఇది కేవలం రుచి, సువాసన మాత్రమే కాదు.. అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఈ చిన్న పండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థను బలపరుస్తుంది. ఇది సాధారణ గుండె లయను అందిస్తుంది. లీచీతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ఒక పరిశోధన జరిగింది. ఈ పరిశోధన లిచీ ఆరోగ్యానికి దివ్యౌషధంగా తేలింది. ఊబకాయం, మధుమేహం, పక్షవాతం, గుండె జబ్బులు, అల్జీమర్స్ వంటి ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. అందుకే లీచీని మన జీవితంలో ముఖ్యమైన భాగంగా చేసుకోవడం ఇప్పుడు చాలా అవసరం.

లిచీ పండులో అద్భుతమైన పోషక విలువలు ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్, బి-కాంప్లెక్స్ ఉన్నాయి. ఇది మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, లిచీ మన శరీరానికి రక్త ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాలు (RBC) ఏర్పడటానికి అవసరమైన మాంగనీస్, మెగ్నీషియం, రాగి, ఇనుమును అందిస్తుంది. లీచీ పండు ప్రయోజనాలు నిజంగా మనే ఇతర పండ్లతో పోల్చలేనివి. మీ ముఖ సౌందర్యాన్ని పెంచే అద్భుత సామర్థ్యం లీచీకి ఉంది. ఈ పండు యాంటీ ఏజింగ్ లక్షణాలను కలిగి ఉంది. ఫ్రీ రాడికల్స్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ఇది శరీరానికి అవసరమైన విటమిన్లను అందించడం ద్వారా మీ జుట్టుకు పోషణను అందిస్తుంది. బ్యూటిఫైయింగ్ ప్రక్రియతో పాటు, ఈ అద్భుత పండు దెబ్బతిన్న చర్మాన్ని త్వరగా పునరుద్ధరించగలదు. లీచీ లాంటి చిన్న పండులో ఇన్ని ఆరోగ్య సంపదలు ఎలా ఉంటాయని పరిశోధకులే ఆశ్చర్యపోతున్నారు.

వివిధ పోషకాలతో నమృద్ధిగా ఉండే లిచీ పండ్లలో విటమిన్ సి, ఐరన్‌ను గ్రహించి శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. అందువల్ల లిచీ పండు తిన్న వారికి రక్తహీనత దరిచేరదు. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరగడం వల్ల రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు త్వరగా బరువు తగ్గడంలో లీచీ సహాయపడుతుంది. లీచీ పండులో ఫైబర్, వాటర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ స్వీట్ ఫ్రూట్ మన శరీరంలోని అనవసరమైన కొవ్వులను తొలగించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. వేసవిలో లీచీని తీసుకోవడం వల్ల నీటి శాతం పుష్కలంగా ఉంటుంది. వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. జీవక్రియను పెంచుకోవాలనుకునే వారు ఈ ఎరటి పండును తీసుకోవడం ద్వారా అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. లీచీ వేసవిలో లభించే సీజనల్ పండు. లిచీ బరువు తగ్గడానికి ఉత్తమమైన పండు. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. జీవక్రియ కూడా బలపడుతుంది.

'వెల్లుల్లి పాలు' ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకోండి

ఉబ్బరం నుంచి మలబద్ధకం, ప్రకోప పేగు సిండ్రోమ్ వంటి సమస్యలు ప్రస్తుతం అందరినీ వేధిస్తున్నాయి. లింగ భేదం, వయస్సు భేదంతో సంబంధం లేకుండా అందరినీ ఈ సమస్య వేధిస్తుంది. చురుకైన జీవనశైలి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భారీ పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో పోషకాహారం చాలా అవసరం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి మీరు మీ దినచర్యలో చేర్చుకోగల అనేక ఆయుర్వేద చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

జీర్ణవ్యవస్థ అనేది మన శరీరంలో అత్యంత ముఖ్యమైన విధుల్లో ఒకటి. ఇది జీర్ణక్రియకు మాత్రమే కాకుండా మన రోగనిరోధక వ్యవస్థ, మానసిక ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సుపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అయినప్పటికీ, నిశ్చల జీవనశైలి, ఫాస్ట్ ఫుడ్ వినియోగం కారణంగా మన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం ప్రమాదంలో ఉంది. ఉబ్బరం నుంచి మలబద్ధకం, ప్రకోప పేగు సిండ్రోమ్ వంటి సమస్యలు ప్రస్తుతం అందరినీ వేధిస్తున్నాయి. లింగ భేదం, వయస్సు భేదంతో సంబంధం లేకుండా అందరినీ ఈ సమస్య వేధిస్తుంది. చురుకైన జీవనశైలి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భారీ పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను నిర్వహించడంలో పోషకాహారం చాలా అవసరం. జీర్ణక్రియను మెరుగుపరచడానికి మీరు మీ దినచర్యలో చేర్చుకోగల అనేక ఆయుర్వేద చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వెల్లుల్లి పాలు అనేవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆయుర్వేదంలో వెల్లుల్లిని ఆహారం ఐకవ్ ఒక ఔషధంగా పరిగణిస్తారు.

వెల్లుల్లి పాలతో ప్రయోజనాలు

వెల్లుల్లి వల్ల కలిగే మెరుగైన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా గ్యాస్, ఉబ్బరం, పిత్తకడుపు తిమ్మిర, మరియు మలబద్ధకం తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, ఆర్థరైటిస్ ఉన్న రోగులకు చాలా మేలు చేస్తుంది. వెల్లుల్లి పాలు జీర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయి, ప్రధానంగా వెల్లుల్లిలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాల కారణంగా వెల్లుల్లి పాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ లక్షణాలు హానికరమైన బ్యాక్టీరియా లేదా శిలీంధ్రాల వల్ల కలిగే కొన్ని జీర్ణశయాంతర అంటువ్యాధులను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఎల్లిసిన్ వంటి సమ్మేళనాల వల్ల రోగనిరోధక మద్దతు కోసం వెల్లుల్లి పాలు ప్రయోజనకరంగా ఉంటాయి, శ్వాసకోశ ఆరోగ్యానికి సహాయపడతాయి. జలుబు, ఉబ్బునం నుంచి ఉపశమనం పొందుతాయి. ఈ పాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అలాగే కాల్షియం, ప్రోటీన్, విటమిన్ల వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది మొత్తం ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వెల్లుల్లి పాలు సాధారణంగా సురక్షితంగా పరిగణిస్తారు. అయితే లాక్టోస్ అసహనం ఉన్నవారు పిటికి దూరంగా ఉండడం మంచిది. అదనంగా, అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా నిర్దిష్ట మందులు తీసుకునే వారు వెల్లుల్లి పాలను వారి ఆహారంలో చేర్చే ముందు ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించడం ఉత్తమం. ముఖ్యంగా ఈ రెసిపీ మెడిసిన్ అని మాత్రం గుర్తుంచుకోవాలి. కొన్ని రోజులు వాడాక మానేయడం చాల మంచిది. అలాగే నిల్వ చేసుకుని మాత్రం అస్సలు తాగకూడదు. అలాగే వెల్లుల్లి పాలు తయారు చేసుకునే విధానాన్ని ఓ సారి చూద్దాం.

వెల్లుల్లి పాలు తయారీ ఇలా

వెల్లుల్లి 5 గ్రాములు, పాలు 50 మిల్లీ లీటర్, నీరు 50 మిల్లీ లీటర్ కావాలి. పాలు, నీటిలో వెల్లుల్లి పేస్ట్ జోడించాలి. వాటి పరిమాణం 50 మి.లీకి తగ్గే వరకు ఉడకబెట్టండి. రోజూ రెండుసార్లు ఆహారం తర్వాత 10 మి.లీ వడకట్టి తాగడం ఉత్తమం.

విద్యార్థులకు విజ్ఞానం

21. ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?- మనీలా
22. జాతీయ జెండా ముసాయిదాను రాజ్యాంగ సభ ఎప్పుడు ఆమోదించింది? - 22 జూలై 1947
23. గుప్త రాజుల తర్వాత, ఏ రాజులు గరుడను తమ రాష్ట్ర చిహ్నంగా చేసుకున్నారు? - పల్లవ
24. పరమ-సాగర్ బిరుదును ఎవరు స్వీకరించారు?- రాజ్యవర్ధన్
25. ఏ రాజవంశాన్ని బ్రహ్మక్షత్రియ రాజవంశం అని పిలుస్తారు? - సేన్
26. గౌతమ బుద్ధుని జీవితంలో కంఠక్ ఎవరు?- గుర్రం
27. గౌతమ బుద్ధుని రథసారథి ఎవరు?- చన్నా
28. గౌతమ బుద్ధుని జీవితాన్ని ఏ సంకేతం సూచిస్తుంది?- కమల్
29. మొదటి బౌద్ధ మండలికి అధ్యక్షుడు ఎవరు?- మహాకస్సప
30. 'నాట్యశాస్త్రం' ఎవరు రచించారు?- భరత ముని
31. న్యూమిస్మాటిక్స్ అంటే ఏమిటి?- నాణేలు మరియు లోహాల అధ్యయనం
32. ఏ శాసనాన్ని ప్రయాగ ప్రశస్తి అని పిలుస్తారు?- అలహాబాద్ స్తంభ శాసనం
33. బౌద్ధ సంఘంలో సన్యాసినులుగా మహిళల ప్రవేశం బుద్ధునిచే ఇవ్వబడింది?- వైశాలిలో
34.శాతవాహన వంశానికి చెందిన ఏ రాజు గాథాసప్తశతిని రచించాడు? - రాజా హాలు
35. ఏ రాష్ట్ర రాజులు మొదటి బంగారు నాణేలను విడుదల చేశారు?- యవన్
36. విష్ణువు గౌరవార్థం ఏ గ్రీకు రాయబారి స్తంభాన్ని నిర్మించారు?- హెలియోడోరస్
37. ప్రసిద్ధ ఇండో-గ్రీక్ రాజు మినాండర్ - I ఎక్కడ తన రాజధానిని ఏర్పాటు చేశాడు?- తక్షిలా నగరంలో
38. BC లో బాక్ట్రియాకు చెందిన ఏ యవన రాజు భారతదేశంపై దండెత్తాడు?- డిమెట్రియస్
39. భారతదేశపు మొదటి శాకా రాజు ఎవరు?- మోగ
40.ఏ రాష్ట్ర రాజులు సిరియాతో రాజకీయ సంబంధాలు ఏర్పరచుకున్నారు?- మౌర్య

ఎన్టిపిసి కార్మికులకు స్పెషల్ అలవెన్స్ వర్తింప చేయాలి : బిఎంఎస్, టీఎన్‌టీయుసి

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టిపిసి సింహాద్రి కార్మికులకు స్పెషల్ అలవెన్స్ వర్తింప చేయాలని బుధవారం బిఎంఎస్, టిఎన్‌టియుసిని అధ్వర్యంలో ఎన్టిపిసి ప్రధాన ద్వారం వద్ద కార్మికులు నిరసన తెలియజేశారు. ముఖ్యంగా రైల్వే ట్రాక్‌లో పనిచేసిన కార్మికులకు ట్రావెలింగ్ అలవెన్స్, పరిశ్రమలో ఏర్పాటు చేసిన మెడికల్ పరీక్షలు ఎత్తివేయాలని, కార్మికులు అదరికీ ఒకే రకమైనటు వంటి గేటు పాస్ వర్తింప చేయాలని, అన్‌స్కిల్డ్ కార్మికులను, సెమిస్కిల్డ్ చేయాలని డిమాండ్ చేశారు. స్పెషల్ అలవెన్స్ మంజూరు చేసే వరకు ఈ నిరసన కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాసవరపు అప్పలనాయుడు, ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు మళ్ల జగదీశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి ఎల్ ప్రసాద్, అధ్యక్షులు బి.రమణ, జనరల్ సెక్రెటరీ సతీష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కుంచరాజు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నగరంలో నమోదైన పలు కేసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పి.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది, ఇసుక, మద్యం, NDPS కేసులు, చేకాట వంటి గేమింగ్ల, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

వాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో NDPS నందు ఒక కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేసి 02 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 46 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్కింగ్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 29 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 42 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు 2371 నమోదు చేశారు. ఆటో యమోలెషన్ కేసులు 286 నమోదు చేశారు.

నగర సి.పి గారి ప్రత్యేక ఆదేశాలతో నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశ యాప్ పట్ల అవగాహన కల్పిస్తూ 597 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు. నగర పోలీసుల వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీట్ సౌండ్ బంద్ బస్ట్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రిగోజిన్‌ను పుతిన్ పురుగులా నలిపేసేవాడు: బెలారస్ అధ్యక్షుడు



రష్యాపై తిరుగుబాటు చేసిన వాగ్నర్ గ్రూపు అధినేత ప్రిగోజిన్ వెనక్కి తగ్గకుంటే ప్రాణాలతో ఉండేవారు కాదని బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో తాజాగా పేర్కొన్నారు. రష్యా సెక్రెటెంట్ వ్లాదిమిర్ పుతిన్ వాగ్నర్ చీఫ్‌ను పురుగును నలిపినట్లు నలిపేసేవాడని చెప్పుకొచ్చారు. వాగ్నర్ చీఫ్, రష్యా అధ్యక్షుడి భవనం క్రెమ్లిన్ మధ్య లుకాషెంకో మధ్యవర్తిత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. తిరుగుబాటు ప్రకటించి మాస్కో వైపు తన బలగాలను నడిపించిన ప్రిగోజిన్‌ను నిలువరించింది లుకాషెంకోనే. అయితే, చర్చల సందర్భంగా ఏం జరిగిందనే విషయాన్ని లుకాషెంకో తాజాగా బయటపెట్టారు.

ప్రిగోజిన్ తిరుగుబాటు ప్రకటన తర్వాత వాగ్నర్ గ్రూపును నామరూపాల్లేకుండా చేయాలని పుతిన్ నిర్ణయించుకున్నాడని లుకాషెంకో చెప్పారు. రష్యాలో పరిస్థితులను అర్థం చేసుకుని తానే కల్పించుకున్నానని, తొందరపడవద్దంటూ పుతిన్‌కు సచ్చచెప్పానని వివరించారు. ప్రిగోజిన్ తో మాట్లాడినప్పుడు క్షమించమంటూ మొదలుపెట్టిన ప్రిగోజిన్ తొలి అర్థగంట పాటు విపరీతమైన తిట్లతో తన సమస్యలను ఏకరువు పెట్టాడని చెప్పారు. తాను సర్దిచెప్పి తిరుగుబాటును నిలువరించానని, పుతిన్ తమను చంపేస్తాడని భయాందోళనలు వ్యక్తం చేసిన ప్రిగోజిన్‌కు ధైర్యం చెప్పానని లుకాషెంకో పేర్కొన్నారు. బెలారస్ లో తాత్కాలికంగా ఆశ్రయం ఇచ్చేందుకు తాను సమ్మతించాక ప్రిగోజిన్ రాజీకి ఒప్పుకున్నాడని వివరించారు.

ఆధార్ లో ఉన్నట్టుగా పాన్ కార్డులో మార్పులు చేసుకోవచ్చు

పాన్ కార్డ్ అన్ని ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలకు తప్పనిసరి. ఐటీ రిటర్నుల కోసమే కాదు, బ్యాంకుల్లో రూ.50వేలకు మించి నగదు డిపాజిట్ చేస్తున్నా, తీసుకుంటున్నా పాన్ కార్డ్ జిరాక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌లో పెట్టుబడులకూ ఇది కావాల్సిందే. 30 లక్షలకు మించిన ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లకు సైతం పాన్ ఇవ్వాలి. కనుక పాన్ అవసరం దాదాపు అందరికీ ఉంటుంది. పాన్, ఆధార్ లింక్ చేసుకోవాలంటూ ప్రభుత్వం నిబంధన తీసుకురావడం తెలిసిందే. ఇప్పటికీ లింక్ చేసుకోని వారు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు.

ఆధార్‌తో పాన్ లింక్ చేసుకునే విషయంలో పేరు లేదా డెమోగ్రాఫిక్ వివరాలు మ్యాచ్ కావడం లేదనే సమాచారం కొందరికి కనిపిస్తుంది. దీనికి కారణం ఆధార్‌లో ఒక మాదిరిగా, పాన్ లో ఒక మాదిరిగా పేరు లేదా డేట్ ఆఫ్ బర్త్ ఉండడం వల్లే ఇలా జరుగుతుంది. ఇలా పాన్ కార్డు, ఆధార్ లో పేర్లేరుగా వివరాలు ఉంటే కరెక్షన్ చేసుకోవడం ఒక్కటే మార్గం. పాన్ లో ఉన్నట్టుగా ఆధార్ లో మార్చుకోవాలంటే ఆధార్ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. అందుకు గుర్తింపు పత్రాలను కూడా జోడించాలి. అదే ఆధార్ ప్రకారం పాన్ లో మార్పులు చేసుకోవాలంటే, అది కూడా సులభమే.

ఇందు కోసం ఎన్ఎస్ డీఎల్ పోర్టల్ కు వెళ్లాలి. పాన్ కార్డ్ సర్వీసెస్ ను సెలక్ట్ చేసుకోవాలి. చేంజ్/కరెక్షన్ ఇన్ పాన్ కార్డ్ ను క్లిక్ చేయాలి. https://www.onlineservices.nsdl.com/paam/endUserRegisterContact.htm

అప్పుడు పాన్ డేటాలో వివరాల కరెక్షన్ కు వీలుగా ప్రత్యేక పేజ్ ఓపెన్ అవుతుంది. వివరాలు నమోదు చేసి కంటిన్యూ క్లిక్ చేయాలి.

అక్కడ రెండు ఆప్షన్లు ఉంటాయి. అప్లికేషన్‌ను డాక్యుమెంట్లతో కలిపి భౌతికంగా పంపిస్తారా లేక డిజిటల్‌గా ఈకేవైసీ, ఈసైన్ ద్వారా సబ్ మిట్ చేస్తారా అని అడుగుతుంది. ఈ రెండింటిలో ఆన్ లైన్ లో చేసుకునేందుకు వీలుగా డిజిటల్‌గా ఈ కేవైసీ ఆప్షన్ ను సెలక్ట్ చేసుకోవాలి.

అప్పుడు వివరాలన్నీ అప్ డేట్ అవుతాయి. క్లిక్ సేవ్‌ను సెలక్ట్ చేసుకోవాలి.

అనంతరం పాన్ ను నమోదు చేయాలి. అప్ డేట్ చేసిన పాన్ కార్డును ఫిజికల్ గా కావాలా లేక డిజల్ గా కావాలని అని అడుగుతుంది.

ఆధార్ లో చివరి నాలుగు నంబర్లను నమోదు చేయాలి. ఆధార్ లో ఉన్న ఫోటోనే పాన్ పైనా కొరుకుంటున్నారా? లేదా? తెలియజేయాలి.

ఆధార్ కార్డులో ఉన్నట్టుగా పేరు నమోదు చేయాలి. అన్ని వివరాలు నమోదు చేసి అక్కడ అడిగినంత నగదు చెల్లించాలి. అనంతరం అక్‌నాలెడ్జ్‌మెంట్ వస్తుంది. అనంతరం యూఐడీఏఐ నుంచి ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేయగానే అప్లికేషన్ ప్రాసెసింగ్‌కు వెళుతుంది.

అప్పుడు ఆధార్ డేటాబేస్‌లోని వివరాలు పాన్‌లోకి వచ్చేస్తాయి. మరోసారి ఓటీపీతో దీన్ని ధ్రువీకరించాలి. ఆ వివరాలు ధ్రువీకరించి సబ్ మిట్ కొట్టాలి.

మరో ఓటీపీ వస్తుంది. అప్లికేషన్‌ను ఈ సైన్ కోసం దీన్ని ఉపయోగించుకోవాలి.

సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే అదీప్ రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం విమానాశ్రయంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందజేశారు పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్.

మైనారిటీ కార్పొరేషన్ ఇ.డి.గా లావణ్య

విజయనగరం: రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ ప్రాంతీయ కార్యనిర్వాహక డైరక్టర్‌గా ఎం.లావణ్య అదనపు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం లావణ్య జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా వున్నారు. మైనారిటీ కార్పొరేషన్ ఇ.డి.గా ఇప్పటి వరకూ వ్యవహరించిన ఎం.లక్ష్మి తన మాతృ సంస్థకు బదిలీపై వెళ్లడంతో తాను బాధ్యతలు చేపట్టినట్టు ఇ.డి. ఎం.లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

సంగీత కళాశాలలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

విజయనగరం: నగరంలోని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో సర్టిఫికేట్, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే.ఏ.వి.ఎల్.ఎన్.శాస్త్రి తెలిపారు. భారతీయ సంస్కృతి, కళల పట్ల అవగాహన కలిగించి ఆకర్షితులను చేసే ఉద్దేశ్యంతో సంగీత కళాశాలలో 4 సంవత్సరాల సర్టిఫికెట్ కోర్సు, 2 సంవత్సరాల డిప్లొమా కోర్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు మాత్రమే డిప్లొమా కోర్సుకు అర్హులని వెల్లడించారు.

గాత్రం, వీణ, వయోలిన్, నాదస్వరం, మృదంగం, ధోలు, భరతనాట్యం అంశాల్లో కోర్సులు వున్నాయని పేర్కొన్నారు. ప్రవేశానికి దరఖాస్తు చేయదలచిన అభ్యర్థుల వయస్సు జూలై 1, 2023 నాటికి 10 సంవత్సరాలు నిండి వుండాలని, 60 ఏళ్ల లోపు వయస్సు కలిగి వుండాలని తెలిపారు. డిప్లొమా కోర్సులో ప్రవేశానికి సంబంధిత సర్టిఫికేట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. సర్టిఫికెట్ కోర్సులో చేరే విద్యార్థులు ఏడాదికి రూ.1500, డిప్లొమా కోర్సు విద్యార్థులు ఏడాదికి రూ.2000 ఫీజు చెల్లించాల్సి వుంటుందన్నారు.

ప్రవేశానికి ఆసక్తిగల విద్యార్థులంతా రూ.50 చెల్లించి కళాశాలలో దరఖాస్తులు పొందవచ్చన్నారు. సాధారణ రుసుముతో జూలై 1 నుంచి 31 వరకు ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం కళాశాల ఫోన్ నెంబరు 08922 - 223751 ఫోన్ నెంబరులో సంప్రదించవచ్చన్నారు.

ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు కళాశాలలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

యువతిని మోసం చేసి మొహం చాటేసిన పంచాయతీ సెక్రెటరీ

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు, బంధువుల ఆందోళన

పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి జిల్లాలో ప్రేమ పేరుతో ఓ యువతిని పంచాయతీ కార్యదర్శి మోసం చేసిన ఘటన సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూరు గ్రామంలో చోటుచేసుకుంది. దీంతో మంగళవారం సాయంత్రం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు తన బంధువులతో బైఠాయించింది. తనకు న్యాయం చేయాలంటూ నిరసనకు దిగింది. వివరాల్లోకి వెళితే చిన్న బొంకూరు గ్రామానికి చెందిన అర్జకొండ శంకర్ అంతర్గాంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు.

శంకర్‌కు ధర్మారం మండలం నర్సింగాపూర్‌కు చెందిన మారపాక నరితతో గత 12 ఏళ్ల క్రితం కరీంనగర్‌లో పరిచయం ఏర్పడి అది కాస్తా ప్రేమగా మారింది. 12 ఏళ్లు తనను సర్వం వాడుకొని ఇప్పుడు తీరా పెళ్లి చేసుకోమని అడిగితే తనను కాదని వేరే యువతితో శంకర్ వివాహం కుదుర్చుకున్నాడు అని ఆమె అన్నారు. దీంతో తనకు న్యాయం చేయాలని కోరుతూ నరిత తన ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించగా, ఆమెకు పలు మహిళా సంఘాలు అండగా నిలిచాయి. శంకర్‌ను పెళ్లి చేసుకోమని అడిగితే రూ.30 లక్షల కట్నం తీసుకొస్తేనే పెళ్లి చేసుకుంటానని చెప్పాడని నరిత తెలిపింది.

వైకాపా నుండి ఇద్దరు సస్పెండ్

పరవాడ, (విశాఖ సమాచారమ్): పెందుర్తి నియోజకవర్గం, పరవాడ మండలం, పరవాడ గ్రామానికి చెందిన పైల హరీష్ మరియు పాయకరావు బోనంగి చెందిన మాజీ ఎంపీటీసీ తెక్క శ్రీనివాస రావులను పార్టీ నుండి సస్పెండ్ చేసారు. సామాజిక మాధ్యమాలలో తప్పుడు కథనాలను సృష్టించి, తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీలో అంతర్గత కలహాలను సృష్టించేందకు ప్రయత్నిస్తున్నందున మరియు పెందుర్తి నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తూ పార్టిని బలహీన పరచడానికి ప్రయత్నం చేస్తున్నందున వీరు ఇరువురి పైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు పార్టీ ప్రధాన కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు.

ఒకే ఇంటి చిరునామాతో వందల సంఖ్యలో ఓట్లు... మరోసారి సీఈవోకు ఫిర్యాదు చేసిన టీడీపీ

ఏపీలో యథేచ్ఛగా బోగస్ ఓట్లు నమోదు చేస్తున్నారని, అర్హులైన వారి ఓట్లను తొలగిస్తున్నారని టీడీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. ఇవే అంశాలను టీడీపీ నేతలు గతంలో పలుమార్లు సీఈవో దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ చర్యలు తీసుకోలేదంటూ అచ్చెన్నాయుడు, నక్కా ఆనంద్ బాబు, దేవినేని ఉమా, వర్ల రామయ్య, బొండా ఉమ, అశోక్ బాబు, దివి శివరాం తదితర టీడీపీ నేతలు ఏపీ సీఈవోను కలిసి వినతిపత్రం సమర్పించారు.

తాము ఎన్నికల్లో విజ్ఞప్తి చేసినప్పటికీ రాష్ట్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడంలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై క్షేత్రస్థాయిలో విచారించి, చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు. దొంగ ఓట్ల నమోదులో సరికొత్త రికార్డులతో జగన్ ప్రపంచంలోనే 8వ వింత నమోదు చేశాడని విమర్శించారు.

2019 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో జగన్, అతని ప్రభుత్వం వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని గెలిచింది తప్ప, ప్రజా బలంతో కాదని స్పష్టం చేశారు. దొంగ ఓట్ల వ్యవహారంపై టీడీపీ న్యాయపరంగా, క్షేత్రస్థాయిలో పోరాడి వైసీపీ ప్రభుత్వం ఆటకట్టిస్తుందని స్పష్టం చేశారు.

"2019 తర్వాత జరిగిన ఎన్నికలన్నింటిలో (ఏ ఎన్నికైనా సరే) జగన్ వ్యవస్థల్ని మేనేప్యులేట్ చేసి గెలిచాడు తప్ప, ప్రజాబలంతో కాదు. 2100 ఇంటి నంబర్లతో లక్షా 85 వేల దొంగ ఓట్లు చేర్పించారు. 14 నియోజకవర్గాల్లో వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం దొంగ ఓట్లు చేర్పించింది. ఈ దొంగ ఓట్ల తంతుకి సంబంధించిన ఆధారాల్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ముందు ఉంచామన్నారు.

ఒక్కో ఇంటిలో 50 నుంచి 500 వరకు దొంగ ఓట్లు చేర్పించారు. ఈ దొంగ ఓట్లపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కోరారు. తాము చెప్పిన అంశాలతో ఎన్నికల కమిషనర్ ఏకీభవించారన్నారు. మీరు చెప్పిన అంశాలు మా దృష్టికి కూడా వచ్చాయి అన్నారు. అయితే, చాలాచోట్ల బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లకుండా ఎక్కడో ఒకచోట కూర్చొని ఓటర్ జాబితాలోని ఓటర్ల వివరాలపై టిక్కులు పెడుతున్నారని ఆయనతో చెప్పాం. దానివల్ల దొంగ ఓట్లు తొలగించడం సాధ్యంకాదని చెప్పారు.

కాబట్టి ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో గూగుల్‌లోని హౌస్ మ్యాపింగ్ సాయంతో బీఎల్ఓలు గ్రామానికి వెళ్లక, ఇంటింటికీ తిరుగుతున్నారో లేదో తెలుసుకోవచ్చని చెప్పారు. తాము సూచించిన విధంగా సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దొంగఓట్లను కట్టడి చేయడంపై తప్పకుండా ఆలోచిస్తామని ఎన్నికల కమిషనర్ చెప్పారన్నారు.

అక్టోబర్ 17 నాటికి ఓటర్ల జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ బయటకు వస్తుందని, దాన్ని మీ అందరికీ ఇస్తామని, అది చూశాక, మీరు చెప్పిన విధంగా ఇంకా దొంగఓట్లు ఉంటే, ఆధారాలతో సహా మరోసారి ఫిర్యాదు చేయాలని, అప్పుడు తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ చెప్పారని అచ్చెన్నాయుడు వివరించారు.

బుద్ధ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ జగన్నాథుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవంలో భాగంగా ఇంద్రద్యుమ్న హాల్లో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ జగన్నాథ స్వామి బుధవారం బుద్ధ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవంలో భాగంగా సుభద్రా బలభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనకాపల్లి పట్టణ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, భక్తులు పాల్గొన్నారు. గురువారం స్వామివారి తిరుగు రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

క్షయ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారం): ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా తగరంపూడి పీహెచ్ సీ పరిధిలో చికిత్స పొందుతున్న 16 మంది క్షయ రోగులకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి నూరిబాబు, వైద్య సిబ్బంది శుక్రవారం పోషకాహార కిట్లు అందించారు. టీబీ నిర్మూలనలో భాగంగా ప్రతి నెలా రోగులకు పోషకాహార కిట్లను అందిస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. చికిత్సా కాలం 6 నెలలు కందిపప్పు, పెసరపప్పు, గోధుమ పిండి, రాగి పిండి, కొమ్ము శనగలు, వేరు శనగ పలుకులు, వంట నూనె కిలో చొప్పున అస్పత్రి పరిధిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించారు. 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ రూపొందించిందని తగరంపూడి పీహెచ్ సి వైద్యురాలు జి.పావని తెలిపారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అయితా అనందరాము, సర్పంచ్ యాదగిరి అప్పారావు, ఫార్మసిస్టు వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి వెళ్లి సర్వే చేయాలి



విజయనగరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయాలని, వారికి పథకాలు అందుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలని, వారికి కావాల్సిన 11 రకాల సేవలపై ఆరా తీయాలని సచివాలయ సిబ్బందిని, వలంటీర్లను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గజపతినగరం మండలం కొత్త బగ్గం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులను ఆరా తీశారు. గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్నారు. జలజీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తిచేసి, గ్రామసీమ సరఫరాను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వారికి కావాల్సిన 11 రకాల సేవలను వివరించి, కావాల్సిన సర్టిఫికేట్లను అందజేయాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముందుగా టోకెన్లు జారీ చేసి, వారికి కావాల్సిన ధృవ పత్రాలను అందజేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ రవీంద్ర, తాశిల్దార్ అరుణకుమారి, ఎంపిడిఓ కిషోర్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎనర్జీ ఆఫ్ ఇండియా' గా ఇండియన్ ఆయిల్ ఖ్యాతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఇండియన్ ఆయిల్, చమురు, గ్యాస్, పెట్రోకెమికల్స్, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సహా దాదాపు అన్నింటిలో కార్యకలాపాలు నిర్వహిస్తూ 'ఎనర్జీ ఆఫ్ ఇండియా'గా ఖ్యాతి గడించిందని ఇండియన్ ఆయిల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ బీ అనిల్ కుమార్ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ మేజర్ గా ప్రసిద్ధి అన్నారు. శ్రీలంక, మారిషస్, యూఏఈ తదితర దేశాలలో ఇండియన్ ఆయిల్ వ్యాపార కార్యకలాపాల ద్వారా బ్రాండ్ ప్రపంచ ఆకాంక్షలు నెరవేరుస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ 500 కంపెనీల జాబితాలో 142వ స్థానంలో ఉందన్నారు. ప్రతిరోజూ సుమారు 30 మిలియన్ల మంది భారతీయుల కలలు, ఆకాంక్షలకు తోడ్పాటు అందిస్తూ 36285 రిటైల్ అవుట్‌లెట్‌ల నెట్‌వర్క్ ద్వారా ఇండియన్ ఆయిల్ విలువైన పెట్రోలియం ఇంధనాలను దేశంలోని ప్రతి మూలకు చేరుస్తుందన్నారు. సంస్థకు 132 ఏవియేషన్ ఇంధన కేంద్రాలు, 108 ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్లు, 14.6 కోట్ల వినియోగదారులతో సహా, 4.54. కోట్ల పీఎంయూవై కస్టమర్‌లకు ప్రతిరోజూ దాదాపు 27 లక్షల సిలిండర్‌లను అందజేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా పీఎంఎల్ ఉత్పత్తులను నిల్వ చేయడానికి, పంపిణీ చేయడానికి కంపెనీ 120 డిపోలు, బెర్త్‌లతో భారీ నెట్‌వర్క్‌ను కలిగి ఉందన్నారు.

ఇండియన్ ఆయిల్ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడితో 2046 నాటికి నెట్ - జీరో నిర్వహణ ఉద్గారాల లక్ష్యం సాధించాలని సంకల్పించిందన్నారు. ఇండియన్ ఆయిల్ డీకార్బనైజేషన్ ప్రణాళికలు స్కోప్ 1, 2 ఉద్గారాలను కలిగి ఉంటాయన్నారు. 2046 సంవత్సరం నాటికి భారతదేశం స్వాతంత్ర్యం పొంది 99 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో పాటు 100వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోనుందని తెలిపారు. ఇండియన్ ఆయిల్ దేశం గ్రీన్ ఎనర్జీ పరివర్తనను నడిపించడానికి కొంతకాలంగా బలమైన గ్రీన్ ఎజెండాను అనుసరిస్తోందన్నారు. మేము ఇప్పటికే గ్రీన్ హైడ్రోజన్, జీవ ఇంధనాలు, పునరుత్పాదక పదార్థాలు, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ ద్వారా కర్బన్ ఆఫ్‌సెట్టింగ్, కర్బన్ క్యాప్చర్ యుటిలైజేషన్ అండ్ స్టోరేజ్ (సీసీయూఎస్) వంటి అనేక ఉద్గార ఉపశమన మార్గాలపై పని చేస్తున్నామని చెప్పారు.

విభిన్న ఇంధనాలను ప్రవేశపెట్టిన ఐవోసీఎల్

ఎక్స్‌95 - 3.95 శాతం ఇంధన ఆర్థిక వ్యవస్థ, కర్బన్ మోనాక్సైడ్ ఉద్గారాలను 44 శాతం వరకు తగ్గిస్తుందన్నారు. హైడ్రోకార్బన్ ఉద్గారాలను 13 శాతం వరకు తగ్గిస్తుందని, శక్తిని 4 శాతం పెంచుతుందన్నారు. 20.15 శాతం వేగవంతం చేస్తుందన్నారు. ఇంజిన్లను శుభ్రంగా ఉంచుతుందని, వాటికి మరింత తుప్పు నిరోధకతను కలిగిస్తుందని తెలిపారు. ఎక్స్100 - భారతదేశంలో అందుబాటులో ఒకే ఒక్క 100 ఆక్టేన్ రేటింగ్ ఇంధనం, ఇది వాహనాల పనితీరును మెరుగు పరుస్తుందన్నారు. ముఖ్యంగా హై-ఎండ్ లగ్జరీ కార్లు, బైక్‌ల పనితీరు మెరుగు పరుస్తుందన్నారు. ఎక్స్100 అనేది ఇండియన్ ఆయిల్ ఆరర అండ్ డీ సెంటర్ ద్వారా దేశీయంగా అభివృద్ధి చేయబడిన సాంకేతికత అయిన ఆక్టామాక్స్ ద్వారా ఉత్పత్తి చేయబడిన అధిక ఆక్టేన్ గ్యాసోలిన్‌ను ఉపయోగించి ఉత్పత్తి చేయబడిందని తెలిపారు. ఎక్స్100 విజయవాడలో 2, వైజాగ్‌లోని 1 అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉందన్నారు. ఎక్సట్రాగ్రీన్ కర్బన్ మోనాక్సైడ్ ఉద్గారాలను 5.3 శాత తగ్గిస్తుందన్నారు. నైట్రోజన్ ఆక్సైడ్ ఉద్గారాలలో 5 శాతం క్షీణత గమనించబడిందన్నారు.

ఎక్సట్రాటేజ్-ఇండియన్ ఆయిల్ దాని విభిన్నమైన ఎల్పీజీని నాన్-ఆటిటివ్‌తో ఇండేన్‌గ ఎక్సట్రా టేజ్ బ్రాండ్ పేరుతో వాణిజ్య పారిశ్రామిక అవసరాల కోసం మార్కెట్ చేస్తుందన్నారు. ఇండేన్ ఎక్సట్రాటేజ్ మెరుగైన హీట్ అవుట్‌పుట్/సామర్థ్యం కారణంగా ఇంధన వినియోగం తగ్గుతుందని, ఎక్కువ ఆదా అవుతుందన్నారు. ఇండియన్ ఆయిల్ ఆర్ అండ్ డీ విభాగం అభివృద్ధి చేసిన స్వదేశీ సాంకేతికతతో ఇది సాధ్యమైందన్నారు.

కాంపొజిట్ సిలిండర్ - ఇండియన్ ఆయిల్ అందజేస్తున్న తాజా ఎల్పీజీ ఇదన్నారు. మూడు-లేయర్డ్ నిర్మాణాన్ని కలిగి ఉందన్నారు. ఇది బ్లో-మోల్డ్ హెడ్‌పీస్ ఇన్నర్ లైనర్‌తో రూపొందించబడిందన్నారు. పాలిమర్-చుట్టబడిన ఫైబర్ గ్లాస్‌తో కూడిన మిశ్రమ పొరతో కప్పబడి హెడ్డీపీస్ బెటర్ జాకెట్‌తో అమర్చబడి 5కిలో, 10 కిలోల పరిమాణాలు లో ఇండేన్ డిస్ట్రిబ్యూటర్‌ల వద్ద అందుబాటులో ఉంటుందన్నారు.

ఛాటు & మున్నా-ఛాటూ, 5 కేజీల మినీ పంట గ్యాస్ సిలిండర్, 2 కేజీల మున్నా నగరాలు పట్టణాలకు వలస పోతుండటం తో పాటు స్థానిక చిరునామా లేని వ్యక్తులు, అతి తక్కువగా గ్యాస్ వినియోగించే వ్యక్తులు పరిమిత స్థలంతో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవారికి అనువుగా ఉండునని తెలిపారు. ఇవి మా ఇండేన్ డిస్ట్రిబ్యూటర్‌షిప్‌లు ఇండియన్ ఆయిల్ రిటైల్ అవుట్‌లెట్‌లు, ఎంపిక చేసిన కిరాణా స్టోర్‌లు ఎంపిక చేసిన సూపర్ మార్కెట్‌ల వంటి ఇతర విక్రయ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు.

మిస్డ్ కాల్ సదుపాయం - ఇండేన్ రీఫిల్ డెలివరీ కోసం కొత్తది పొందడం కోసం "మిస్డ్ కాల్" సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ చాలా సౌకర్యవంతంగా ఉండేలా జనవరి 2021లో కనెక్షన్ ప్రారంభించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎం సీసీ ఎస్ఆర్ పీ వెట్టి సెల్వకుమార్, సీజీఎం ప్లానింగ్, కోఆర్డినేషన్ పీ బాలసుబ్రహ్మణ్యం, సీజీఎం రిటైల్ సేల్స్ సుబ్రత్ రాత్, ఎల్పీజీ జీఎం యోగార్ణి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భోపాల్‌లో 5 వందేభారత్‌లను జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ

రాణి కమలాపతి - జబల్పూర్, రాణి కమలపతి -ఇండోర్, గోవా (మడ్గావ్)-ముంబయి, రాంచీ-పాట్నా, మరియు ధార్వాడ్-బెంగళూరు మధ్య వందేభారత్ రైళ్లు ప్రవేశపెట్ట బడ్డాయి. ఈ రైళ్లు మధ్యప్రదేశ్, గోవా, జార్ఖండ్, బీహార్, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్ర రాజధానులను అనుసంధానం చేస్తున్నాయి.

దేశంలో మొత్తం 23 వందే భారత్ రైళ్లు పనిచేస్తున్నాయి.

ఈ రైళ్లు ప్రస్తుత మార్గాల్లో అత్యంత వేగవంతమైన రైలుతో పోలిస్తే ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తున్నాయన్నారు.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు ప్రపంచ స్థాయి అనుభవాన్ని మరియు పర్యాటకానికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లోని రాణి కమలాపతి రైల్వేస్టేషన్‌కు చేరుకొని ఈ క్రిందతెలిపిన ఐదు కొత్త & అప్‌గ్రేడ్ వెర్షన్ల వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు.

1.భోపాల్ (రాణి కమలాపతి)-ఇండోర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

2.భోపాల్(రాణి కమలాపతి)-జబల్పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్

3.రాంచీ-పాట్నావందే భారత్ ఎక్స్‌ప్రెస్

4.ధార్వాడ్-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మరియు

5.గోవా(మడ్గావ్)-ముంబై వందే భారత్ ఎక్స్‌ప్రెస్.

దీనితో ఒక చారిత్రాత్మకమైన రోజుని భారతీయ రైల్వే చూసింది. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ గవర్నర్ మంగూభాయ్ పటేల్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు మరియు ఎలక్ట్రానిక్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రజాప్రతినిధులు మరియు ప్రత్యేక అతిథుల వేదిక పద్దకు హాజరయ్యారు.

జెండా ఊపి ప్రారంభించబడిన ఈ వందే భారత్ రైళ్లు రాష్ట్ర రాజధానులు మరియు ఇతర నగరాల మధ్య అనుసంధానిని మెరుగుపరుస్తు, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తు, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరుస్తు మన దేశంలోని ప్రతి మూలకు కొత్త భారతదేశం - వికిత్ భారత్ సందేశాన్ని తీసుకువెళుతు మరియు మెరుగైన రైలు ప్రయాణ అనుభవం యొక్క కొత్త శకాన్ని తెలియజేస్తున్నాయి . ఈ రైళ్ల యొక్క వివరాలు క్రింద వివరించబడినవి

1. రాణి కమలాపతి -జబల్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

రాణి కమలాపతి - జబల్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రాణి కమలాపతి రైల్వే స్టేషన్ నుండి బయలుదేరుతుంది. నర్సింగ్‌పూర్, ఏపిరాయి మరియు నర్మదాపురం రైల్వే స్టేషన్లలో ఆగుతుంది మరియు అదే రోజు జబల్‌పూర్ స్టేషన్‌కు చేరుకుంటుంది.

2. రాణి కమలాపతి - ఇండోర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్

భోపాల్ - ఇండోర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు భోపాల్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి అదే రోజు ఉజ్జయిని రైల్వే స్టేషన్‌లో ఆగడంతో ఇండోర్ స్టేషన్‌కు చేరుకుంటుంది. రాణి కమలపతి నుండి ఇండోర్ వరకు సులభమైన మరియు వేగవంతమైన ప్రయాణాన్ని సులభతరంచేస్తూ ఈ ప్రాంతాల సంస్కృతి, పర్యాటక మరియు పుణ్యక్షేత్రాలను అనుసంధానించడానికి ఇది ఒక ముఖ్యమైన మార్గముగా మారుతుంది.

3. గోవా (మడ్గావ్)-ముంబయి వందే భారత్ ఎక్స్‌ప్రెస్

గోవా (మడ్గావ్)- ముంబై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఛత్రపతి శివాజి టెర్మినస్ స్టేషన్ నుండి బయలుదేరి దాదర్ , థానే, పన్వెల్ , ఖేడ్ రత్నగిరి , కంకావలి మరియు థివిమ్ రైల్వే స్టేషన్లలో ఆగి అదే రోజు మడ్గావ్ స్టేషన్‌కు చేరుకుంటుంది .

4. రాంచీ-పాట్నా వందే భారత్ ఎక్స్‌ప్రెస్

రాంచీ-పాట్నా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పాట్నా నుండి బయలుదేరి మరియు, గయా, కోదర్మా , హజారీబాగ్ , బర్కకానా & మెహ్రా రైల్వే స్టేషన్‌లలో ఆగుతు అదే రోజు రాంచీ స్టేషన్‌కు చేరుకుంటుంది

5. ధార్వాడ్-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్

ధార్వాడ్-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కె ఎస్ ఆర్ బెంగళూరు సిటీ నుండి బయలుదేరి యశ్వంత్‌పూర్ , దావణగెరె & హుబ్బల్లి రైల్వే స్టేషన్లలో ఆగుతు అదే రోజు ధార్వాడ్ స్టేషన్‌కు చేరుకుంటుంది.

ఘనంగా దొడ్డి అప్పారావు మాస్టారు వర్ధంతి కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): జాతీయ ఖోఖో సమాఖ్య మాజీ ఉపాధ్యక్షుడు, స్థానిక ప్రశాంతినికేతన్ హై స్కూల్ వ్యవస్థాపకులు దొడ్డి అప్పారావు మాస్టర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ప్రశాంతి నికేతన్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో హై స్కూల్ కరెస్పాండెంట్ డి.వి.శ్రీనివాసరావు, అప్పారావు మాస్టారి చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 సంవత్సరాలు విద్యార్థులకు క్రమశిక్షణలో కూడిన విద్యను అందించాలనే దృక్పథంతో విద్యా సంస్థలు ప్రారంభించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన విద్యార్థులుగా తీర్చిదిద్ది సంస్థలను దినదినాభివృద్ధి చేసారు. వందకు పైగా విద్యార్థులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత అప్పారావు మాస్టర్‌ది అన్నారు. ఈరోజు ఆయన లేని లోటు విద్యార్థులకు, మా కుటుంబ సభ్యులకు, క్రీడాకారులకు తీరనిలోటు అని ఆయన అన్నారు అప్పారావు మాస్టారు ఆశయాలకు అనుగుణంగా సంస్థలు నడుపుతున్నామని అన్నారు. అప్పారావు మాస్టర్ పేరు మీద విద్యార్థులకు అనేక క్రీడా పోటీలు ఇవ్వడం, పేదలకు ఉచిత విద్యను అందించడం జరుగుతోంది. ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు మాస్టారి ఆశయాలకు అనుగుణంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో, ఆగనంపూడి స్కూల్ కరెస్పాండెంట్ డి.చంద్రశేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ డి.శ్రీనివారరావు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా బంగారు నాయుడు

విజయనగరం: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా బెల్లాన బంగారునాయుడును ప్రభుత్వం నియమించింది. ఆయనతో పాటు డైరెక్టర్‌గా గుంటుబారికి లక్ష్మణ నియమితులయ్యారు. వారిని విజయనగరం డివిజన్ పశునంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.వి.రమణ అభినందించారు.

5వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జ్ఞానపురం జోనల్ కార్యాలయం 5 పరిధిలో గల 40 నుండి 60 ఏ వార్డుల వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు కళ్యాణ మండపాలు రోడ్ సైడ్ మార్కెట్లకు లేదీ 14.07.2023 ఉదయం 11 గంటలకు 5వ జోనల్ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ ఆర్.జె.వి.కృష్ణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. 60వ వార్డు గుల్లలపాలెం వాణిజ్య సముదాయం దుకాణం నెం.8, 16, 26, 48, 55, 56, 58. సుబ్బలక్ష్మి నగర్ లోని వాణిజ్య సముదాయం దుకాణం నెం.3, 4, 5, 7, 8, 9, 10, 13, 14. 41వ వార్డు నరవ రోడ్డు వాణిజ్య సముదాయం లోని దుకాణం నెం.2. సంజీవయ్య కాలనీ వాణిజ్య సముదాయం దుకాణం నెం.1,2. ములగాడ వాణిజ్య సముదాయం దుకాణం నెం.4,5, ఆశోక్ నగర్ వాణిజ్య సముదాయం దుకాణం నెం.3 అలాగే 44వ వార్డు లో పాడీ భూనా కళ్యాణ మండపం, 51వ వార్డులో మాధవ స్వామి కళ్యాణమండపం (మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు) గొల్లలపాలెం, పల్లి పీధి రోడ్ కంచరపాలెం తాడిచెట్లపాలెం, అక్కయ్యపాలెం సైడ్ మార్కెట్లు, జనతా కాలనీ వారం మార్కెట్ (బుధవారం), (ఒక సంవత్సర కాల పరిమితి వరకు) వేలం పాట నిర్వహించ బడును. వేలం పాటలో పాల్గొనేవారు ధరావత్తు మొత్తం డి.డి. రూపంలో తీసుకొని, ఎస్సి రిజర్వ్ కేటగిరి వారు తహసీల్దార్ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం సమర్పించ వలెను, వేలంపాటలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఆధార్, పాన్ కార్డులు సమర్పించాల్సినదిగా.

కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవలసిందిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు 5వ జోనల్ కార్యాలయం పని దినాలలో పర్యవేక్షకుల్ని సంప్రదించాలని తెలిపారు.

గిరిజన రైతులకు పోడు భూమి పట్టాలివ్వాలి : అప్పలరాజు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): తిరుపతి పాలెం గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములను పరిశీలించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు. నక్కపల్లి మండలం, రేబాక పంచాయతీ, శివారు తిరుపతి పాలెం గిరిజనులు గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు సాగుచేసుకుంటున్న 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వవచ్చు. దానికి అనుగుణంగా, తిరుపతి పాలెం గ్రామంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను 2021 సంవత్సరంలో సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది, కానీ నేటి వరకు పట్టాలు ఇవ్వలేదు. దీని కారణంగా గిరిజనులు ప్రభుత్వం నుండి వస్తున్న రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి పథకాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే ఈ భూములకు అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, నాయకులు జి.డేవిడ్ రాజు, క్రిను, అప్పారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. కాజులూరు మండలం, కుయ్యేరు గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి వేణుగోపాలకృష్ణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి అప్యాయంగా పలకరిస్తూ పేదల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరుతున్న లబ్ధిని వివరించారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ కాపునేస్తం, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాల ద్వారా కుటుంబాలకు జరుగుతున్న లబ్ధిని వివరించారు. ఒక్కో కుటుంబాన్ని ఏయే పథకాలు అందుతున్నాయనే విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎవరూ ఎక్కడకూ వెళ్లాల్సిన అవసరం లేకుండానే సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయన్నారు. రూపాయి అవినీతికి తావులేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా వివిధ పథకాల లబ్ధి మొత్తం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతోందని వివరించారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలతో సంబంధం లేకుండా కేవలం అర్హత ఒక్కటే ప్రాతిపదికగా పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని విద్య ప్రాముఖ్యతను గుర్తించి పిల్లల చదువుకు సంబంధించి వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి వేణుగోపాల కృష్ణ వెల్లడించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్థానిక పాఠశాలను సందర్శించి పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. జగనన్న గోరుముద్ద పథకం అమలు తీరును పరిశీలించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ వెంట కుయ్యేరు గ్రామ సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి, జెడ్‌పీటీసీ వనుపు సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి, ఎంపీటీసీ సత్యవారాయణ, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రతన్‌రాజు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిపిఎస్లో పీఏర్ పోస్టులకు దేశంలో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు
నితీశ్ సర్కారు ప్రకటన

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన ఏ రాష్ట్ర వాసైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. నీతీశ్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో విద్యాశాఖ చేసిన ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు కేబినెట్ సెక్రటేరియట్ అదనపు చీఫ్ సెక్రటరీ ఎస్. సిద్ధార్థ్ తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో బిహార్ వాసులను మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించుకొనేవారు. తాజాగా కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగ నియామకానికి నివాస ఆధారిత రిజర్వేషన్ ఏమీ ఉండదని సిద్ధార్థ్ తెలిపారు. ఈ రోజు రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో భారతీయ పౌరులు ఎవరైనా బిహార్‌లోని 1.78 లక్షల ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాది చివర నాటికి భర్తీ ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు.

నవరత్నాలలో అమ్మఒడి ఓ గొప్ప రత్నం

డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నవరత్నాలలో ఒక గొప్ప రత్నం అమ్మ ఒడి పథకం అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఇబ్బందులు వల్ల ఏ తల్లి తన బిడ్డలను బడికి పంపకుండా ఉండ కూడదనే ఒక గొప్ప సంకల్పంతో పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఏటా పదిహేను వేల రూపాయలు సీఎం జగన్ ఇస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమ్మబడి నాలుగవ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద కుటుంబాలకు చెందిన తల్లి లేదా సంరక్షకుడికి ఆర్థిక సహాయం అందించడం ఆంధ్రప్రదేశ్ అమ్మ ఒడి పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

పిల్లలందరూ బడిబాట పట్టి చక్కని విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఒక వ్యక్తి యొక్క తరగతి, మతం, విశ్వాసం ఇతర సంబంధాలను పరిగణలోకి తీసుకోకుండా ఈ ఆర్థిక సహాయం అందించ బడుతుందని కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో సహా ఆమెదించబడిన ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులు ఈ ప్రయోజనాన్ని పొందుతున్నారని, తద్వారా అక్షరాస్యత రేటు పెరుగుతుందని, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అమ్మఒడి 2022-23 సంవత్సరం గాను నాలుగో విడత 1,50,870 మంది తల్లుల ఖాతాలలో 226,3,50 కోట్లు జమ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. అనంతరం అమ్మఒడి చెక్కును ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శిరీష, గ్రామ వార్డ్ సచివాలయం వోడల్ అధికారి మంజుల వాణి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, పలువురు విద్యార్థులు వారి తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ ముఖ్యమంత్రిగా ఉండటం
రాష్ట్రంలోని పిల్లలందరి అదృష్టం: ఎంపి వంగా గీత

కాకినాడ, (విశాఖ సమాచారమ్): 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పేదల కష్టాలను, అవసరాలను గుర్తించి వాటిని తీర్చడానికి ఎన్నడూలేని విధంగా గొరవ ముఖ్యమంత్రి వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నారని కాకినాడ ఎంపి వంగా గీత అన్నారు. బుధవారం జగనన్న అమ్మ ఒడి జిల్లాస్థాయి కార్యక్రమం కాకినాడ అర్బన్ శాసనసభ్యుల ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన కాకినాడ స్మార్ట్‌సిటి సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపి వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, జెడ్‌పి చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజి మేయర్ సుంకర శివప్రసన్న, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, కాకినాడ పట్టణ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, కాకినాడ ఆర్‌డీవో ఎస్‌వీవీ సత్యనారాయణ, డీఈవో కేవీవీఎస్ అన్నపూర్ణ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగో విడత జగనన్న అమ్మ ఒడి నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాంలో ప్రారంభించిన అనంతరం ఎంపి వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, జెడ్‌పి చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, శాసనసభ్యుల ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజి మేయర్ సుంకర శివప్రసన్నతదితరులు విద్యార్థుల తల్లిదండ్రులకు జగనన్న అమ్మ ఒడి ఆర్థిక సహాయానికి సంబంధించిన మెగా చెక్ అందజేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడుతూ ప్రస్తుత సిఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రంలోని పిల్లలందరి అదృష్టమని పేర్కొన్నారు. విద్య, వైద్యం తదితరాల కోసం పేదలు అప్పులు చేయాల్సిన పరిస్థితి గతంలో ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, విద్య ప్రాధాన్యాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగనన్న అమ్మ ఒడితో పాటు వివిధ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేస్తున్నారన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని జివిత పాఠాలు కూడా నేర్పాలని ఈ సందర్భంగా ఎంపి వంగా గీత సూచించారు.

జగనన్న అమ్మ ఒడి ద్వారా రూ. 280 కోట్ల లబ్ధి: కలెక్టర్ డా. కృతికా శుక్లా

కాకినాడ జిల్లాలో ఈ ఏడాది 1,86,708 మంది తల్లులకు రూ. 280.06 కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది జగనన్న అమ్మ ఒడి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. పేదరికం విద్యార్థుల చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మనబడి నాడు-నేడు ద్వారా జిల్లాలో ఇప్పటికే రూ. 335 కోట్ల ఖర్చుతో పనులు పూర్తిచేసినట్లు వివరించారు. అదే విధంగా డిజిటల్ తరగతి గదులు, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందిస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలలు ప్రారంభమైన రోజునే నాణ్యమైన బ్యాగు, యూనిఫాం, షూ తదితరాలతో పాటు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్‌తో కూడిన జగనన్న విద్యా కానుక కిట్లను అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా జిల్లాలో సైజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను పెంపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సైజ్ కార్యక్రమానికి ప్రశంసలు లభిస్తున్నాయని కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు.

ఎంతో ఉపయోగపడగలిగిన పథకం: జెడ్‌పి చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు

జెడ్‌పి చైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ జగనన్న అమ్మ ఒడి పథకం ఎంతో ఉపయోగపడగలిగిన పథకమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని వేణుగోపాలరావు అన్నారు.

తల్లిదండ్రులకు భారం కాకూడదనే: శాసనసభ్యుల ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

విద్యారంగ ప్రాధాన్యాన్ని గుర్తించిన గొరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, జగనన్న అమ్మ ఒడి వంటి వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు కాకినాడ అర్బన్ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో రూ. 13 వేలు చొప్పున జమపుతోందని తెలిపారు. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క కాకినాడ అర్బన్‌పరిధిలోనే జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా 25,170 మంది లబ్ధి పొందుతున్నారని ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుండెల్లో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషిచేస్తున్నారని వివరించారు. అత్యంత నాణ్యతతో జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నట్లు కాకినాడ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

నేడు తొలి ఏకాదశి, శయన ఏకాదశి?

తొలి ఏకాదశి అంటే ఏమిటి , ఎందుకు చేసుకుంటారు , దీని విశిష్టత ఏంటి ?

హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగలకు ఆది. తెలుగు సంవత్సరంలో అన్ని పండగలను వెంటపెట్టుకొచ్చే తొలి ఏకాదశి విశిష్టత ఏంటో తెలుసుకుందాం.

తొలి ఏకాదశి అంటే ఏమిటి

ఆషాడ శుద్ధ ఏకాదశిని "తొలి ఏకాదశి" అంటారు. సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశులు (ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి, శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి). ఏదో ఒక ప్రత్యేక సంతరించుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు పిలిచి పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముఖంగా పనిచేసే సమయమే ఏకాదశి.

తొలి ఏకాదశి-విశిష్టత

ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశిగా) జరుపుకుంటారు. దీనినే "శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి", "హరివాసరం" అని కూడా అంటారు. ఈ రోజు నుంచి శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని "శయన ఏకాదశి" అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాల పరస్పర సంబంధాన్ని, వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుకుంటున్నట్లు కనిపిస్తాడు (సూర్యుడు దక్షిణం వైపుకు మరలినట్లు, ఈ రోజు నుంచి దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది). అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని , కార్తిక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించవలెనని పురాణాలు చెబుతున్నాయి.

తొలి ఏకాదశి జరుపుకొను విధానం , నియమాలు

మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్యచంద్ర గ్రహణములలో భూమి దానాలిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వీ సతీ సక్కుబాయి ఈ వ్రతాన్ని ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది. వ్రతంలోని ప్రధాన నియమాలు.

ఉపవాస ఫలితాలు:

ఈ వ్రతాన్ని ఆచరించదలచినవారు దశమి నాడు రాత్రి నిశారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి.

అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం పనికి రాదు. కాని పనులు, దుష్ట ఆలోచనలు చేయకూడదు.

ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి. అన్నదానం చేయడం చాలా మంచిది

ఏకాదశి వ్రతమాచరించేవారు ఇవి తినరాదు

ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి, శ్రీహరి నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్కెర పొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి.

ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడి కాయ, చింతపండు, ఉసిరి, ఉలవలు, మినుములు తీసుకోకూడదు. అదేవిధంగా మంచంపై శయనించడం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టతను గురించి పద్మ పురాణంలో వివరించారు. అష్టకష్టాలలో తల మునుకలౌతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడని, ఈ వ్రతాన్ని నియమనిష్ఠలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుంచి విముక్తి పొందగలరని , మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని పద్మ పురాణంలో పేర్కొన్నారని చెప్పుంటారు.

ఈరోజు నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు 'చాతుర్మాస్య వ్రతం' అవలంబిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది, ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి, మర్నాడు పారాయణ చేసి, ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుక చేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఏ రకమైన తెగుళ్ళు పోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవ కూడదని దణ్ణం పెట్టుకుంటారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు. తొలి ఏకాదశినాడు ఈ పేలాల పిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు.

తొలి ఏకాదశి రోజున శేషప్పాయి పూజిస్తే

ప్రతినెలా వచ్చే ఏకాదశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారు.

ప్రాశస్త్యం

ముఖ్యంగా ఆషాఢమాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి, శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్మరిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వానం. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి , రాత్రికి జాగారం చేసి , మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్ని పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేస్తారు.

విశాఖ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు విజయసాయిరెడ్డి, ఎం వి వి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జే.సుభద్ర , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు అవంతి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్ కుమార్, అదీప్ రాజు, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్ప గుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో గం.09.20 ని లకు పార్వతీపురం-మన్యం జిల్లాకు బయలుదేరి వెళ్లారు.

టీడీపి మైండ్‌గేమ్ పాలిటిక్స్

నెల్లూరు YCP MP ఆదాల ప్రభాకర్ రెడ్డిని TDPలోకి ఆహ్వానించామని ఆయన చేరుతారనే నమ్మకం ఉందని TDP నేత సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం కలకలం రేపింది. దీంతో స్పందించిన ఎంపీ ఆదాల 'సోమిరెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తున్నా. ఎన్నికలు వస్తున్నాయనే టీడీపీ మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తోంది. తప్పుడు ప్రచారాలు మొదలుపెట్టింది. అభూత కల్పనలు, అవాస్తవాలు చెప్పడం సోమిరెడ్డికే చెల్లింది' అని పేర్కొన్నారు.

జయము జయము శ్రీగణేశ!! ఓం శ్రీవేంకటేశ్వర స్వామినే నమః

కాకినాడ, (విశాఖ నమాచారమ్): 25రోజుల కాలినడక తరువాత జూన్ 27 మంగళవారం రాత్రి తిరుపతి నుండి తిరుమల కొండ ఎక్కాము. సుప్రభాత వేళ శ్రీవేంకటేశ్వర స్వామి వెంత 4అడుగుల దూరం లో నిలబడి 5నిమిషాలు దర్శించు కునే అవకాశం కలిగింది. లోపలి గర్భాలయం వద్ద 3 ప్రదక్షిణలు చేసుకునే అవకాశం ఇచ్చారు. ముడువుల హుండీలో వేసి ముడుపు కైంకర్యాలు సమర్పించి కర్పూర హారతి ముఖ మండపం వద్ద ఇవ్వడం జరిగింది. వెంగమాంబ మందిరంలో అన్నప్రసాదం చేయించారు. రాత్రి ఉండేందుకు కాటేజ్ ఇచ్చారు. టిటిడినుండి శ్రీవారి పాదుకలు భోగి గణపతి పీఠానికి కానుకగా తీసుకుని రేపటి రోజు రాత్రికి శ్రీకాళహస్తి చేరి కాకినాడ భోగిగణపతి పీఠానికి మహాదేవుని స్మరణతో కాలినడకన పాదయాత్రగా చేరడం జరుగుతుంది. మేము 31 మొదలైన పాదయాత్ర జూన్ 27వరకు జరిగింది. 719కి.మీ 25 రోజులు నడిచారు. వచ్చేటప్పుడు షార్ట్ కట్ రూట్స్ తెలిసినందున ఆయా మార్గాల్లో జూలై 16కు కాకినాడ చేరడం జరుగుతుంది. శ్రీవారి పాదుకలు ప్రతిష్ట చేసి శ్రీభోగిగణపతి స్వామికి కవచయజ్ఞం పూర్తి చేసి మహన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది నవరాత్రులూ నిత్యాన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ఆ పనులు పూర్తి అయిన తరువాత కుటుంబ సమేతంగా తిరుపతి చేరి తలనీలాలు ఇవ్వడం జరుగుతుంది అని శ్రీభోగిగణపతి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా వివేకానంద సంస్థలో పి.వి. నరసింహారావు 103 జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ నమాచారమ్): ప్రతి సంవత్సరం పి.వి. నరసింహారావు జయంతి వేడుకలు వివేకానంద సంస్థలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ103వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్. జహీర్ అహ్మద్, ద్రోణం రాజు. శ్రీవాత్సవ ముందుగా నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వృద్ధులకు, పేదవాళ్లకు వస్త్ర దానం, పండ్ల దానం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్నదానం నిర్వహించారు. వస్త్ర దానం చేసిన వారు, జోనల్ ఇన్‌చార్జ్ వైఎస్సార్‌సీపీ సభ్యులు పీల వెంకట లక్ష్మి ఈ కార్యక్రమంలో నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పి.నారాయణ, పీ. రవి, రాఘవేంద్ర మిశ్రా, కేపీ శర్మ, ముస్తాక్ అహ్మద్, పి.ఈశ్వరరావు, కె.వి రమణ రావు, యు.ఉషా, వివేక నంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రము ఖులు మాట్లాడుతూ పి.వి. నరసిం హారావు ఒక మహోన్నత వ్యక్తిని, భారతదేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆయన ప్రధాన మంత్రిగా బాధ్యతలను చేపట్టి, భారతదేశాన్ని ఒక స్థాయికి తెచ్చిన వ్యక్తి. భూ సంస్కరణలను చేపట్టిన సంఘసంస్కర్త. 14 భాషలు తెలిసిన మహా పండితులు. ఆటువంటి మహా వ్యక్తుల్ని మనం గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని అని తెలిపారు.

సమత కళాశాలలో గణాంకాల దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ నమాచారమ్): ఆర్థిక ప్రణాళికా రంగాలలో, విధానాల రూపకల్పనలో గణాంకాల పాత్ర, ప్రాముఖ్యతను వివరించేందుకు ఏట గణాంకాల దినోత్సవం చేస్తున్నామని సమత కళాశాలలో ఏర్పాటుచేసిన గణాంకాల దినోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథి పీ. గాంధీ (H.O.D Maths & Statistics Dept. Mrs. AVN College) తెలియజేశారు. దివంగత ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతిని పురస్కరించుకొని గణాంకాలు, ఆర్థిక, ప్రణాళిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తుగా ప్రతి ఏటా జూన్ 29న గణాంకాల దినోత్సవం జరుపుకునున్నట్లు తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ. శ్రీనివాసరావు మాట్లాడుతూ మన దైనందిక జీవితంలో గణాంకాల వినియోగాన్ని ప్రాచుర్యం లో తెచ్చేందుకు ప్రభుత్వం గణాంకాల దినోత్సవాన్ని జరుపుతుందని, ఇది విధానాలని రూపొందించేందుకు కీలక పాత్ర పోషించిందని అందుకే 2007వ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారని తెలియజేశారు. అనంతరం కళాశాల స్టాటిస్టిక్ హెచ్.ఓ.డి పద్మజ గారు మాట్లాడుతూ ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ ఒక ప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్తని, అనువర్తిత గణాంకవేత్తని, ఆతను దూరం, గణాంక కొలత, యాదృచ్ఛిక నమూనాన్ని, ప్రవేశపెట్టారని తెలియజేశారు. అంతేకాకుండా ముందటి ప్రణాళిక సంఘంలో అధ్యక్షులని ముందట పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలో ఆయన కీలకపాత్ర వహించారని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల్లో వ్యాసరచన మరియు క్విజ్ మరియు చార్ట్ ప్రివరేషన్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎన్. విజయ రవీంద్ర చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన స్టాల్ లను ముఖ్యఅతిథి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవిక (బి.సి.ఏ H.O.D), కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఆణిముత్యం కావాలి

విజయనగరం: విద్యారంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని, ప్రతి విద్యార్థీ ఆణిముత్యం కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధ్యక్షతన జిల్లా స్థాయి అమ్మ ఒడి పంపిణీ కార్యక్రమం గజపతినగరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగింది. జిల్లాలోని లక్ష 66వేల 180 మంది విద్యార్థులకు రూ.249.27కోట్ల రూపాయల విలువైన చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, రాగి జావ పంపిణీ, ఆంగ్ల మాధ్యమం, సివిల్స్‌ఈ నిలబస్, ట్యాబ్‌ల పంపిణీ, స్మార్ట్ టివిల ఏర్పాటు, బైజూస్ కంటెంట్, కెజిటివిలను ఇంటర్ వరకు స్థాయి పెంపు, మౌలిక వసతుల కల్పనకు నాడు-నేడు తదితర కార్యక్రమాలను ఉదహరించారు. విద్యార్థులంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా మరింత అంకితభావంతో పనిచేసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాలుగా ఎంపిక చేసి, ఇటీవలే సత్కరించడం జరిగిందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థీ ఆణిముత్యంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ, నవరత్నాల్లో భాగంగా అమలు చేస్తున్న జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. బాలబాలికలందరూ చదువుకోవాలన్న గొప్ప ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం ప్రారంభమైన దగ్గరనుంచి తమ పిల్లలను చదివించాలని తల్లితండ్రులు తాపత్రయ పడుతున్నారని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే మంచి చదువులు అందించడమే మార్గమన్నది ముఖ్యమంత్రి అభిప్రాయంగా పేర్కొన్నారు. చదువు ద్వారానే ఎవరైనా ఉన్నత స్థానాన్ని సాధించగలరని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులు పోటీ పడేవిధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని చెప్పారు.

ఎన్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమ్మ ఒడి అతిగొప్ప పథకమని కొనియాడారు. చదువు ద్వారా పేదల తలరాతలను మార్చే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. పిల్లలకు గొప్ప భవిష్యత్తును ఇవ్వడానికి వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారని చెప్పారు. జగనన్న హయాంలో పుట్టడం ప్రస్తుత విద్యార్థుల అదృష్టమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు.

ఎంఎల్‌సి డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి మన విద్యారంగంలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టి, చదువుకోవడానికి సకల సదుపాయాలను కల్పించారని అన్నారు. మళ్లి జగన్ మోహన్ రెడ్డినే సిఎంను చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, డిఎల్‌డిఓ రవీంద్ర, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

క్లాసిఫైడ్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633,
7981904385

కౌలు రైతులకు సాగు హక్కు ధృవీకరణ పత్రాల జారీ

విజయనగరం: అసలైన సాగు దార్లను గుర్తించి వారికి వివిధ ప్రభుత్వ పథకాలను అందించాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. దీనికి గాను కౌలు రైతులను గుర్తించి వారికి సాగు హక్కు ధృవీకరణ పత్రాలను అందించాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. దీనికి గాను ఈ సంవత్సరం 10,176ల సాగు హక్కు ధృవీకరణ పత్రాలను ఇవ్వాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 4602 సాగు ధృవీకరణ పత్రాలను ఇవ్వడం జరిగింది.

రైతులు తాము సాగు చేస్తున్న గ్రామములో ఈ కార్డును పొందటానికి అర్హులు కాని భూ యజమాని, తన రక్తసంబంధీకులకు, కుటుంబీకులకు కౌలు కార్డులు ఇవ్వటానికి వీలు లేదు. కొంత సొంత భూమి కలిగి ఉండి, కొంత కౌలు చేస్తున్న రైతులు కూడా ఈ కార్డును పొందటానికి అర్హులు. ఈ కౌలు కార్డులను గ్రామ రెవెన్యూ అధికారి జారీ చేయడం జరుగుతుంది.

జ.ఒ.యం.ఎస్. నంబరు 96 ప్రకారం సాగు హక్కు ధృవీకరణ పత్రం గల భూమి లేని సాగుదారులకు కూడా వై.ఎస్.ఆర్.రైతు భరోసా-పి.యం.కిసాన్ పథకంలో లబ్ధి చేకూరును. భూ యజమానికి ఈ అంగీకార పత్రము ఇవ్వటం వలన చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా 2019 ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులు చట్టం ప్రకారం భూ యజమానులు తమ భూమిని ఎన్ని సంవత్సరాలు కౌలుకి ఇచ్చినప్పటికీ కూడా కౌలు రైతులకు చట్టపరంగా ఆ భూమి పై హక్కు రాదు. అదేవిధంగా గరిష్ట కౌలు పరిమితి కేవలం 11 నెలలు ఉండటం వలన న్యాయస్థానాల్లో కూడా భూ యజమానికి పూర్తి రక్షణ ఉంటుంది. పూర్తిగా వ్యవసాయ భూమిలేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వారి రైతు భరోసా పథకానికి అర్హత కల్పించడం జరిగింది.

ఈ కార్డులను పొందిన రైతులకు రైతు భరోసా తో పాటూ ప్రభుత్వ పథకాలైన పంటల భీమ, పంట నష్ట పరిహారము, వివిధ ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టము జాలూకు పెట్టుబడి రాయితీని, ఇతర రాయితీలు, రైతుల నుండి పంటల కొనుగోలుకు సంభందించిన విషయములోను దీనిలో నమైనా రైతులనుండి మాత్రమే పంట కొనుగోలు జరుగుతుంది. ఈ కార్డులు పొందిన రైతులకు వ్యవసాయ రుణములను, మరియు వీరిని గ్రూపులుగా చేసి JLG (జాయింట్ లయబిలిటీ గ్రూపు) రుణాలను కుడా మంజూరు చేయాలని జిల్లా కలెక్టరు వారు వ్యవసాయ సలహా మండలి సమావేశములలో బ్యాంకర్లను ఆదేశించారు.

అందువలన జిల్లాలోని కౌలు రైతులు (సాగుదారులు) తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకొని, భూయజమాని నుంచి అంగీకార పత్రము మరియు ఆధార్ కార్డు, మరియు కౌలు రైతు యొక్క ఆధార్ కార్డులు తీసుకొని మీ గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని సంయుక్త కలెక్టర్, విజయనగరం వారు తెలియజేయు చున్నారు.

జగన్నాథ్ ఉత్కల్ సంస్కృత సమాజ్ చేత జగన్నాథ్ బహుడా యాత్ర

విశాఖపట్నం, (విశాఖ నమాచారమ్): ఈ రోజు తన తోబుట్టువులతో కలిసి జగన్నాథ్ బలభద్ర మరియు దేవి సుభద్రా గుండిచ ఆలయం నుండి జగన్నాథ్ ఆలయంలోని వారి ప్రధాన నివాసానికి బహుడా యాత్ర (తిరిగి ప్రయాణం) బయలుదేరారు. ఉత్కల్ సంస్కృతిక సమాజ్ విశాఖపట్నంలో ఒక ప్రధాన సామాజిక-సాంస్కృతిక సంస్థ యాత్రను మతపరమైన ఉత్సాహంతో మరియు గైర్వంతో జరుపుకుంది.

పహండీ బిజే యొక్క ఆచారం తరువాత, (దేవతలను రథానికి తీసుకెళ్లడం) సాయంత్రం 4.30 గంటలకు చోహర పహన్రా వద్ద దేవతలను సమాజ్ జె.కె. జై జగన్నాథ్ మరియు సాంకెర్లైన్ యొక్క జపం మధ్య భక్తులు ప్రారంభించిన రథం యొక్క నయాక్ వైస్ ప్రెసిడెంట్ ఐరిస్సా స్టీవెడోర్స్ లిమిటెడ్, ద్వారా, శాంతి ఆసురామ్, పార్క్ హోటల్, రైల్వే గెస్ట్ హౌస్, ఏ యార్ గేట్, మిలీనియం బంక్ మరియు చిల్డ్రన్ అరేనా, దాసపల్లా హిల్స్ వద్ద ప్రధాన అలయానికి రథాన్ని తీసుకెళ్లారు.

సుమారు 4000 మంది భక్తులకు ప్రధాన ఆలయంలో సేవలు అందించారు, సాంస్కృతిక విభాగం ఒడిశా పంపిన భజన్ గ్రూప్ అక్కడ మెల్లిఫ్లుయస్ స్వరంలో ప్రదర్శించారు.

చల్లటి నీటిని, స్నాక్స్‌ని మార్వాడి యువ మంచ్ మరియు పార్క్ హోటల్ సమీపంలో గురుద్వారా సాధు సంగత్ సభ్యులు అందించారు.

సమాజ్ ప్రధాన కార్యదర్శి బిమల్ కుమార్ మహంత యాత్ర విజయవంతం అయినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.